ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి

లోపలి పేజీలో

సంపుటి:02 సంచిక:67 బుధవారం అక్టోబర్ 23, 2024 పేజీలు :10 వెల:రూ 5/-
published from Ananthapuramu, Kadapa , Vijayawada, Circulated at AndhraPradesh & Telangana











# ఔను వాళ్లిద్దరూ ఇష్టపడితే..?





-రాజన్న బిడ్డలు రాజీపడినట్లేనా..
-అన్నా చెల్లెల్లు ఒక్కటైతే...
-అధికార పార్టీకి అవరోధాలు తప్పవా..
-నాడెందుకు నో .. నేడెందుకు ఎస్ అంటున్నారు...
-జగన్ జైలుకు పోవాల్సి వస్తే..
-చెల్లి షర్మిల పార్టీ చక్కబెడు తుందా..?
-తల్లి పిల్ల కాంగ్రెస్ ఒక్కట వుతారా...
-బెంగుళూరు ఫ్యాలెస్ భేషజాలు పోగొట్టినట్లేనా
-ఫ్యాన్ కు హస్తం అభయ హస్తం ఇస్తే...
-జగన్ ప్రభంజనం సృష్టిస్తాడా
-స్థానిక ఎన్నికల్లో కూటమికి కష్టమవు తుందా..
-ఏ కూటమితో ప్రజలు జతకడతారు

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు కానీ శాశ్వత మిత్రులు కానీ ఉండరనేది లోకోక్తి.ఇక్కడ రాష్ట్ర రాజకీయాల్లో సరిగ్గా అదే జరుగబోతుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సరిగ్గా పదేళ్ల క్రితం తన అన్న పార్టీని తన బుజ స్కందాలపై వేసుకుని నడిపించింది. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజ నింపడానికి పాదయాత్ర చేసింది.ప్రజల్లో నాన్న ఆశయాలను సాధించడానికి సహకారం కావాలని పోరాటం చేసింది. పలితం కొంత మేర మాత్రమే సాధించినట్లు అయింది.

మిగతా 2లో



# ఇక వాట్సాప్ లో సర్టిఫికెట్లు

-యువగళంలో సర్టిఫికెట్ల కోసం ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేశ్
-వాట్సాప్ ద్వారా జారీ చేసే ఏర్పాటు చేస్తానని లోకేశ్ హామీ
-వాట్సాప్ మాతృసంస్థ మెటాతో కీలక ఒప్పందం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కుల ధృవీకరణ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సాప్ లో ఒక టెక్ట్స్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే... వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

మిగతా 2లో





# ప్రెస్ క్లబ్ పై 2 కోట్లకు పైగా ఉన్న బకాయిలను తక్షణమే వసూళ్లు చేయాలి

-ఆ నగదును ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, విజయవాడ లోని జర్నలిస్ట్ సంక్షేమానికి వినియోగించాలి..
-అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు ఇరిగేషన్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రెస్ క్లబ్ ను స్వాధీన పరుచుకుని అధికారులు, జర్నలిస్టులతో కలిపి కమిటీ వెయ్యాలి
- కూటమి ప్రభుత్వం విజయవాడ ప్రెస్ క్లబ్ పై దృష్టి సారించాలి
- ప్రెస్ క్లబ్ సాధన జేఏసీ నేతల డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వివిధ ప్రభుత్వ శాఖలకు పన్నుల రూపేనా బకాయి పడిన రెండు కోట్లపైగా మొత్తాన్ని ప్రెస్ క్లబ్ మాది అంటున్న ఏపీయూడబ్ల్యూజే నేతల నుంచి వసూలు చేయడంతో పాటు ఆ డబ్బుని విజయవాడ జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగించే విధంగా ఆ ఆ శాఖలతో పాటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని" ప్రెస్ క్లబ్ అందరిదీ విజయవాడ ప్రెస్ క్లబ్ సాధన సమితి" డిమాండ్ చేసింది.

మిగతా 2లో

# దేశ డ్రోన్ రాజధానిగా ఏపీని తీర్చిదిద్దుతాం




-ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాలు కేటాయిస్తాం
-రాష్ట్రంలో 35 వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది మా లక్ష్యం
-నాలెడ్జ్ ఎకానమీలో డ్రోన్ సదస్సు గేమ్ ఛేంజర్ డేటా సరికొత్త సంపద.. ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లతో అనుసంధానంతో విప్లవాత్మక మార్పులు
-నిపుణులు, పారిశ్రామిక వేత్తల సూచనలు తీసుకొని 15 రోజుల్లోనే డ్రోన్ పాలసీని ఆవిష్కరిస్తాం
-2047 నాటికి ఒక కుటుంబం...ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది నా అభిమతం
-అమరావతి డ్రోన్ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :-

ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని.. ఇది భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీలో గేమ్ ఛేంజర్ అని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్స్‌లో కేంద్ర పౌర విమానయాన శాఖ, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు,

మిగతా 2లో





# అంతర్జాతీయ సమస్యలపై చర్చలకు ముఖ్య వేదిక బ్రిక్స్ : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రపంచ అభివృద్ధి అజెండాకు సంబంధించిన కీలక సమస్యలపై చర్చలకు, సంభాషణకు బ్రిక్స్ సదస్సు ముఖ్యమైన వేదికగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. దేశాల మధ్య సన్నిహిత సహకారాన్ని విలువైనదిగా భారత్ భావిస్తోందని అన్నారు. రష్యాలోని కజాన్ నగరంలో నిర్వహిస్తున్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు రెండు రోజుల పర్యటన కోసం బయలుదేరడానికి ముందు మంగళవారం ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రపంచాభివృద్ధి అజెండాకు సంబంధించిన కీలకమైన సమస్యలతో పాటు బహుపాక్షికత, పర్యావరణ మార్పులు, ఆర్థిక సహకారం, సరఫరా గొలుసులను నిర్మించడం, ఇతరులతో పాటు ప్రజల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడంపై చర్చించనున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. కజాన్ పర్యటనతో భారత్, రష్యాల మధ్య 'ప్రత్యేకమైన మరియు విశేష అధికారాల వ్యూహాత్మక భాగస్వామ్యం'ను బలపరుస్తుందని అన్నారు. గతేడాది కొత్త సభ్యుల చేరికతో బ్రిక్స్ విస్తరణ ప్రపంచ ప్రయోజనాలు మరియు సమానత్వం అజెండాను జోడించిందని అన్నారు. గతేడాది జోహెన్స్‌బర్గ్‌లో జరిగిన దాని శిఖరాగ్ర సమావేశంలో బ్రిక్స్ విస్తరించిన తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం ఇది. బ్రిక్స్ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లతో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది.

ప్రజాభూమి

## ఒడిశా, పశ్చిమబెంగాల్ వైపు దూసుకువస్తున్న తుఫాన్

న్యూఢిల్లీ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 'దానా' తుఫానుగా మారిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) మంగళవారం పేర్కొంది. ఇది ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలవైపు పయనిస్తోందని, వచ్చే మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ.. పారాదీప్ (ఒడిశా)కి ఆగేయంగా 700కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమబెంగాల్) దక్షిణ ఆగేయంగా 750 కి.మీ, ఖేపుపరా (బంగ్లాదేశ్) ఆగేయంగా 730 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. శుక్రవారం ఉదయం పూరీ సాగర్ ద్వీపం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. తుఫాను ప్రభావంతో ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల వెంబడి గంటకు 60 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు 100 -110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది.

# ఔను వాళ్లిద్దరూ ఇష్టపడితే...?

మొదటిపేజీ తరువాయి

ఆ తరువాత 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే రాజన్న రాజ్యం తెస్తామని ప్రజల్లోకి వచ్చారు.ప్రజలు ఏ రాజ్యం తెస్తారో చూద్దామని అవకాశం ఇచ్చారు. కానీ అధికారం వచ్చి అన్న ప్రభుత్వాధినేత అవ్వగానే ఆత్మీయ సోదరి అడ్రెస్ లేకుండా పోవడంతో ఛీ ఛీ పుట్టినిల్లు కాదు అత్తింటిని చక్క దిద్దాలి అని హైదరాబాద్ మకాం మార్చి అక్కడ ఇక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటే అక్కడ తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పార్టీని స్థాపించి అడుగులు ముందుకు వేసింది వైఎస్ షర్మిల. ఏపీలో రాజన్న రాజ్యానికి అడుగులు పడ్డాయని తెలంగాణ లో రాజన్న రాజ్యం స్థాపించాలని తపన పడి తడబాటు పడి తిరిగి కాంగ్రెస్ పార్టీలో రాజన్న ను విలీనం చేసింది.అక్కడ అధికారంలోకి రావడానికి అన్ని ఏర్పాటు చేసుకున్న రేవంత్ అన్న ఇక్కడ రాజన్న రాజ్యం తెస్తా ఏపీలో రాజన్న రాజ్యం లేదని ఆంధ్రకు ఇంచార్జ్ గా అన్న వదిలిన బాణాన్ని అన్నమీదకే వదిలింది కాంగ్రెస్ హైకమాండ్. ఏపీలో కాలుపెట్టి అన్న జగనన్నపై యుద్ధమే మొదలు పెట్టి బాబాయ్ హత్య దగ్గర నుంచి పాలన తీరుపై పోరాటం చేస్తూ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తూ అనుకున్నట్లే అన్నను అధః పాతాళానికి తొక్కడానికి ఎంతో కొంత సహాయపడింది. అందరూ అనుకున్నట్టే జగనన్న వదిలిన బాణం ఆయనకే తగిలిందని భావించారు.ఆ తరువాత కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది.నాడు చేసిన కుట్రలు ఒక్కొక్కటిగా బైటికి లాగుతూ ఒక్కొక్కరిగా కటకటాల పాలు అవుతుంటే ఫ్యాన్ కు ఉక్కపోత ఎక్కువై పార్టీలో నేతల కొనసాగింపు తక్కువై కూటమిలో కి పరుగులు తీస్తుంటే కార్యకర్తలలో ఆత్మస్థైర్యం దెబ్బతింటుంటే అధినేత జగన్ అభయం ఇస్తున్నా అది కొంతమేర వరకే పనికివస్తుంది. జాతీయ స్థాయిలో మోడీ అండ దండలు వుంటాయాని భావించిన కూటమి నేత నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలతో అక్కడ కూడా ఫ్యాన్ కు ఉక్క పోత ఎదురైనట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరే జాతీయ స్థాయిలో జతకడతాము అంటే ఇండియా కూటమి ఉంది.రోజు రోజుకు రాష్ట్రంలో అరెస్ట్ ల పర్వం కొనసాగుతుంటే ఎప్పుడు ఎవరు ఏ కేసులో అరెస్ట్ అవుతారో అని ఉక్కిరిబిక్కిరి అవుతుంటే అన్న ఆలోచన మార్చినట్లు తెలుస్తోంది.తాను వదిలిన బాణం తనకు గుచుకునే విదంగా చేసుకున్న పొరపాట్లను సవరించుకుని ఇంకొక సారి అదే బాణం మళ్ళీ గుచ్చుకోకుండా కాంగ్రెస్ పార్టీతో జత కట్టి ఎన్డీఏ కూటమి కి వ్యతిరేకంగా ఇండియా కూటమి తో మైత్రి చేసుకుంటే కటకటాల పాలు అయినా పార్టీ ని చెల్లి షర్మిల మళ్లీ నడిపిస్తుందనే భరోస కలిగిన జగనన్న బెంగుళూరు ఫ్యాలెస్ లో చర్చలు జరిపినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు చేపట్టడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ తో జతకట్టి కొంత బలం చేకూర్చే కుంటే రాబోవు స్థానిక సంస్థలలో గతంలో మాదిరిగా వైసీపీ బలం పుంజుకునే అవకాశాలు దక్కించుకుంటూ తద్వారా వచ్చే సార్వత్రిక ఎన్నుకల్లో విజయం సాధించడం సులభంగా ఉంటుందనే ఆలోచన లో ఉన్నట్లు తెలుస్తుంది.దీని కోసం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీతో రహస్య మంతనాలు చేస్తున్న ట్లు వినికిడి వస్తుంది.జగన్ కాంగ్రెస్ తో జతకడతారా లేదా ఒంటరిగానే పోరాటం చేస్తాడా అన్నది వేచిచూడాలి.

# దేశ డ్రోన్ రాజధానిగా ఏపీని తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి తదితరులతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...1995లో నేను ఐటీ విధానం గురించి మాట్లాడితే ఆరోజు ఆ మాటలు కొందరికి అర్థం కాలేదని.. సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఐటీ రంగాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని పెద్ద ఎత్తున ప్రమోట్ చేసినట్లు తెలిపారు. బెంగళూరులో ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడ ఐటీ కంపెనీల ఏర్పాటుకు గతంలో పరిస్థితులు అనుకూలంగా ఉండేవని.. తాను వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి హైదరాబాద్‌కు ఐటీ పరిశ్రమలు తెచ్చేందుకు కృషిచేశానన్నారు. వాటి ఫలితమే నేడు హైదరాబాద్ ఐటీ రంగంలో అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. పీపీపీ విధానంలో హైటెక్ సిటీని నిర్మించినట్లు తెలిపారు. ఆ సమయంలో అమెరికాలో 15 రోజులు పాటు పర్యటించి అనేక మంది ఐటీ నిపుణులతో సంప్రదించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా ఏమన్నారంటే..• నాడు నేను ఒకటే చెప్పా... టెక్నాలజీలో ఇండియా బలమైన దేశమని. బ్రిటిష్ వారు మన దేశాన్ని వదిలివెళ్లేటప్పుడు దేశ సంపదతో పాటు కోహినూర్ వజ్రాన్ని తీసుకెళ్లారు. అయితే ఇంగ్లీష్‌ను వదిలివెళ్లారు.•

నేడు ప్రపంచంలోనే ఇంగ్లీష్ మాట్లాడేవారు ఇండియాలోనే ఎక్కువ మంది ఉన్నారు. గణితంలోనూ ఇండియా వారు బలమైన వారు. సున్నాను కనిపెట్టింది కూడా ఇండియా వారే. • బిల్ గేట్స్ ను కూడా గతంలో హైదరాబాద్ కు ఆహ్వానించి ఇక్కడి పరిస్థితులు వివరించాం. టెలీ కమ్యూనికేషన్‌లో డీ రెగ్యులేషన్ గురించి నాటి ప్రధాని వాజ్‌పేయ్ ని ఒప్పించాం. సెల్ ఫోన్ అన్నం పెడుతుందా అంటూ వెకిలిగా మాట్లాడారు. ఐటీ రంగంలో భారతీయులు బలమైనవారు. బయో టెక్నాలజీ, ఫార్మాలో భారతీయులు సమర్థవంతులు.•


టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో తెలుగు ప్రజలు ఎప్పుడూ ముందుంటారు. అడ్వాన్స్ డ్రోన్స్, సీసీటీవీ కెమెరాలు, యాప్‌లు, ఇతర టెక్నాలజీ పరికరాల వినియోగంలో ముందున్నాం. ఐటీ గురించి మాట్లాడిన సందర్భంలో ఉద్యోగాలు చేయడమే కాదు...ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వెళ్లాలని చెప్పాను.•ప్రపంచంలో భారతీయులు ఎక్కువ తలసరి ఆదాయం పొందుతున్నారు. అందులో తెలుగువారు 30 శాతం మంది ఉన్నారు.•విమాన సదుపాయం లేని సమయంలో ఢిల్లీ, ముంబైలో దిగి హైదరాబాద్ రావాలని చెప్పాను. వ్యాపారాలు చూసుకుని వెళ్లండని కోరాను...దానికి కారణం హైదరాబాద్‌కు నాడు సరైన విమాన సదుపాయం లేకపోవడమే.• నాటి ప్రధాని వాజ్‌పేయిని ఒప్పించి ఓపెన్ స్కై పాలసీ తెచ్చేలా కృషి చేశాం. అప్పుడు మొదటి సారి ఎమిరేట్స్ నుండి హైదరాబాద్ విమానం నడిచింది. ఆ సమయంలోనే గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు శ్రీకారం చుట్టాం. 32 సార్లు ప్రధానమంత్రి, విమానయాన శాఖ అధికారులతో చర్చించాం. • గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం తర్వాత హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్, బయోటెక్నాలజీ పార్క్, ఐటీ, ఫార్మా రంగాల్లో పెద్ద సంస్థలను తీసుకొచ్చాం. ఇప్పుడు దేశంలోనే హైదరాబాద్ బెస్ట్ నివాసయోగ్య సిటీ అని గర్వంగా చెప్తుకుంటున్నాం. • మన దేశానికి ఒక డైనమిక్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నారు. ఇండియన్ బ్రాండ్ ను ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నారు. వికసిత్ భారత్ 2047 ద్వారా ఇండియాను ప్రపంచంలో నెంబర్ 1 లేదా నెంబర్ 2 స్థానంలో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను బలంగా నమ్ముతున్నాను. • నేడు ప్రపంచంలోనే డిజిటల్ కరెన్సీని ఎక్కువగా ఉపయోగించేది ఇండియన్స్. జన్ ధన్, ఆధార్ మొబైల్ (జామ్) అనుసంధానం చేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. • రాబోయే కాలం అంతా డేటాదే. ఎంత డేటా ఉంటే దేశానికి, పెట్టుబడిదారులకు అంత బాగుంటుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) ద్వారా నిర్దిష్టమైన సమాచారాన్ని పొందవచ్చు. డ్రోన్స్ ను మనం ఎక్కడికైనా పంపవచ్చు...సరైన సమాచారాన్ని పొందవచ్చు. • ఇటీవల విజయవాడలో పెద్దఎత్తున వరదలు వచ్చాయి. ఆ సమయంలో బాధితులకు ఆహారం కలుషితం కాకుండా, వృధా కాకుండా అందించడానికి దేశంలోనే మొదటిసారిగా డ్రోన్లు వినియోగించి బాధితులకు ఆహారం అందించాం. హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించిన సందర్భంలో పైనుంచి వేయడంతో ఆహార పొట్లాలు పగిలిపోయేవి. కానీ.. డ్రోన్ల ద్వారా సురక్షితంగా 1.50 లక్షల మందికి ఆహారం అందించాం.• అంతేకాదు డ్రోన్లు సిటీలోకి పంపి ఎంత చెత్త ఎక్కడ పేరుకుపోయిందో కూడా సర్వే చేశాం. సరైన సమయంలో అన్నింటిని గుర్తించి 20 మెట్రిక్ టన్నుల చెత్తను నాలుగు రోజుల్లోనే తొలగించాం. రోడ్లు ఎక్కడ సరిగా లేకపోయినా డ్రోన్లు పంపి సమాచారం తెప్పించాం. ఏ రోడ్డు పక్కన చెత్త ఉన్నా పరిశీలించి శుభ్రం చేయించాం. వరద నీరు బయటకు పోవడానికి కారణం డ్రెయిన్లు మూసుకుపోవడమని.. బ్లాక్‌లను గుర్తించి, వాటిని తొలగించి నీటిని బయటకు పంపాం. •భవిష్యత్తులో డ్రోన్లు గేమ్ ఛేంజర్లుగా చెప్పొచ్చు. వ్యవసాయం, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ తదితరాల్లో వాటిని వినియోగించవచ్చు.• విజిబుల్ పోలీసింగ్...ఇన్ విజిబిల్ పోలీస్ కు ప్రాధాన్యమిస్తున్నాం. టెక్నాలజీ సహాయంతో నేరగాళ్ల ఆటకట్టిస్తాం. ప్రతి అంశంలోనూ ఖచ్చిత త్వాన్ని సాధించడంతో పాటు చివరి మైలు వరకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో టెక్నాలజీని వినియోగించుకుంటాం. •భూసార పరీక్షలు, పురుగు మందుల పిచికారీ, భూ సర్వే, భూసార పరీక్షలు తదితరాలను డ్రోన్ల ద్వారా నిర్వహించవచ్చు. కనీసం 100 నుండి 150 వరకు డ్రోన్ అప్లికేషన్స్ (డ్రోన్ యూజ్ కేస్‌లు) వినియోగం లక్ష్యంగా పనిచేస్తున్నాం. అప్లికేషన్స్‌ను క్షేత్రస్థాయిలో పరీక్షించి ఆయా కంపెనీలకు సరైన విధంగా ఫీడ్‌బ్యాక్ ఇచ్చేలా పైలట్ ప్రాజెక్టులకు వీలుకల్పిస్తాం.• నాకు కావాల్సింది డ్రోన్ల ద్వారా అభివృద్ధి. ఇండియా కు రెండంకెల వృద్ధిరేటు సాధించే సత్తా ఉంది. నాలెడ్జ్ ఎకానమీలో గ్లోబల్ సర్వీస్‌లు అందించగల సత్తా కూడా మన దేశానికి ఉంది. • పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తల నుండి సలహాలు, సూచలను తీసుకుని డ్రోన్ పాలసీని ప్రవేశపెడతాం. 15 రోజుల్లోనే డ్రోన్ పాలసీని ఆవిష్కరిస్తాం. కనీసం 35 వేలకు పైగా డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. డ్రోన్ సిటీ ఆఫ్ ఇండియాగా అమరావతిని తీర్చిదిద్దుతాం.• ఏ ఐ , ఎంఎల్.. ప్రతి ఒక్కరి జీవితాలను ప్రభావితం చేస్తాయి. మీ అందరికీ ఒక సూచన ఇస్తున్నా...థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ విధానాన్ని అనుసరించాలి.•

ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాలు కేటాయిస్తాం. అక్కడ డ్రోన్ హబ్ ఏర్పాటు చేస్తే పెద్ద నగరాలైన హైదరబాద్, చెన్నై, బెంగళూరు, అమరావతికి దగ్గరగా ఉంటుంది. అక్కడ డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్ కు సహకారం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. • నేను డ్రోన్లు తయారీదారులకు కూడా చెప్తున్నా....మీకు నేను అంబాసిడర్ గా ఉంటాను....మీ మార్కెట్ ను ప్రమోట్ చేస్తా. నేను చాలా మంది ప్రధానులను చూశాను కానీ టెక్నాలజీని ఇంతగా అర్థం చేసుకునే వ్యక్తి ప్రధాని మోదీ. స్నేహపూర్వక వాతావరణంలో విధానాల రూపకల్పనకు సిద్ధంగా ఉన్నాం.• స్టూడెంట్స్, టీచర్స్, ప్రొఫెసర్స్ కు కూడా చెప్తున్నా నాలెడ్జ్ ఎకానమీకి ఇది మంచి సమయం. ప్రతిదీ అదుబాటులో ఉంది. ప్రతి దాన్ని ఎలా వినియోగించుకోవాలో ఆలోచిస్తే ఇండియన్స్‌ను ఎవరూ ఎదుర్కోలేరు. నేడు మన దేశం యువ జనాభా తద్వారా యంగ్ టాలెంట్‌తో తొణికిసలాడుతోంది.• కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా టెక్నాలజీ, ఇన్నోవేషన్ లో భాగస్వాములవుతున్నారు. సమష్టి భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని డ్రోన్ హబ్‌గా మారుస్తాం.• రాష్ట్రంలోని యూనివర్సిటీలు కూడా థియరిటికల్ విద్యకే కాకుండా అప్లికేషన్స్‌కు ప్రాధాన్యమివ్వాలి. నవ టెక్ ఆవిష్కరణలు దిశగా యువతను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో 5 రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నాం.అమరావతిలో హెడ్ క్వార్టర్ ఉంటుంది.. మిగతావి విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో ఏర్పాటు చేస్తున్నాం. 2047 నాటికి ఒక కుటుంబం...ఒక వ్యాపారవేత్త ఉండాలన్నది నా అభిమతం. •

25 ఏళ్ల క్రితం ప్రతి కుటుంబంలో ఒక ఐటీ వ్యక్తి ఉండాలని ఆకాంక్షించాని.. అదే విధంగా ఇప్పుడు చెప్తున్నా ఒక కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక స్టార్టప్ కంపెనీ ఉండాలని చెప్తున్నా. ఇది సక్సెస్ అయితే భారత్.. టెక్నాలజీ, గ్లోబల్ సర్వీసెస్‌లో ముందుంటుంది.




## పున్నమి ఘాట్‌లో డ్రోన్ షో.. తిలకించిన సీఎం !





ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకె కన్వెన్షన్‌లో సీఎం చంద్రబాబు మంగళవారం ఈ సమ్మిట్‌ను ప్రారంభించారు. రెండు రోజులపాటు జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ జరగనుంది. కాగా, విజయవాడ కృష్ణా నది తీరంలో పున్నమి ఘాట్ వద్ద డ్రోన్ షో జరుగుతోంది. దేశంలో తొలిసారిగా 5,500 డ్రోన్లతో భారీ ప్రదర్శన, లేజర్ షో నిర్వహించారు. 8 వేల మంది డ్రోన్ షో వీక్షించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. డ్రోన్ షో వీక్షించేలా విజయవాడలో నాలుగు చోట్ల డిస్‌ప్లేలు సైతం ఏర్పాటు చేశారు.కాగా, డ్రోన్ షో సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి చంద్రబాబుతో పాటు కేంద్ర పౌరవిమాన




యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. వివిధ



రంగాలకు చెందిన వారిని ఈ డ్రోన్ షోకి ఆహ్వానించడంతో, పున్నమి ఘాట్ వద్ద భారీ కోలాహలం నెలకొంది.

# ప్రెస్ క్లబ్ పై 2 కోట్లకు పైగా ఉన్న బకాయిలను తక్షణమే వసూళ్లు చేయాలి

మొదటిపేజీ తరువాయి

నాటి నుండి నేటి వరకు విజయవాడ ప్రెస్ క్లబ్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ శాఖలకు కోట్లాది రూపాయలు పన్నులు బకాయి పడుతూ విజయవాడ జర్నలిస్టుల సంక్షేమానికి రూపాయి కూడా ఖర్చు పెట్టని విజయవాడ ప్రెస్ క్లబ్ పాలకవర్గ చర్యలను జేఏసీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం స్థానిక సీతారాంపురం జంక్షన్ లో ఏపీ ఎం పి ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన "ప్రెస్ క్లబ్ అందరిదీ జేఏసీ" సమావేశంలో వివిధ జర్నలిస్టులు పాల్గొన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ అంశాలు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూవిజయవాడలో 2000 మంది పైబడి అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్న కేవలము 120 మందికి మాత్రమే విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వాలు ఇచ్చి మిగతా జర్నలిస్టులు అందరికీసభ్యత్వాలు.అందజేయకపోవటానికి గత సంవత్సరముగా జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్న విషయము విధిదమే.ఇది ఇలా ఉండగా గత కొంతకాలంగా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రెస్ క్లబ్ యాజమాన్య వైఖరిని తప్పుపడుతూ కోట్లాది రూపాయలు పెనాల్టీ వేయటం పట్ల జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయమని ఇరిగేషన్ శాఖ వారు నోటీసులు ఇవ్వటమే కాక కోటి 80 లక్షలు బకాయిలు చెల్లించమని నోటీసు ఇవ్వడం పట్ల జేఏసీ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఆ డబ్బును తక్షణమే ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ యాజమాన్యంతో కానీ, ఇది అందరి ప్రెస్ క్లబ్ కాదు ఏపీడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అంటున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) నుంచి వసూలు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది.ఏపీయూడబ్ల్యూజే కబంధహస్తాల నుంచి ప్రెస్ క్లబ్ ను కాపాడి రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన విజయవాడ జర్నలిస్టులకు సభ్యత్వాలు కల్పించి ఎన్నికలు నిర్వహించవలసినదిగా జేఏసీ డిమాండ్ చేసింది. 1971లో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి హయాంలో విజయవాడ ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ కు శంకుస్థాపన చేశారని ఆ సమయంలో గానీ, 1995లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తుకు ప్రారంభోత్సవం చేశారని ఆ సమయంలో కూడా ఎక్కడ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) శిలాఫలకాలపై ప్రస్తావనలేదని జర్నలిస్టుల సంఘ నాయకులు అందరూ ముక్తకంఠంతో అన్నారు.

ప్రెస్ క్లబ్ ను జర్నలిస్టుల కుటుంబ కార్యక్రమాలకు కానీ, జర్నలిస్టుల సంఘాల సమావేశా లకు కానీ, ఇవ్వకుండా పూర్తిగా వ్యాపార దృక్పథంతో పాలకవర్గం నిర్వహించటం పట్ల జేఏసీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.2023 డిసెంబర్ 11న నాటి సబ్ కలెక్టర్ విజయవాడ వారు నివేదిక ఇస్తూ ఈ విషయాన్ని స్పష్టం చేశారని అన్నారు. సబ్ కలెక్టర్ నివేదికను పరిగణలోకి తీసుకొని విజయవాడలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్ట్ కు సభ్యత్వం కల్పించి ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చాలని జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే ప్రసాద్ బాబు, టి.ఏ.పి.జె.ఏ. అధ్యక్షులు చందన మధు, ఏపీయూజే రాష్ట్ర నాయకులు కాకుమాను వెంకట్ వేణు, ఐ .ఎఫ్.డబ్ల్యూ.యు.జె. రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ, పసుపులేటి చైతన్య కే హరికృష్ణ ప్రసాద్, తాడికొండ బాలాజీ, జాబ్ నాయకులు పి ప్రభాకర్ రావు,ఆర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇక వాట్సాప్ లో సర్టిఫికెట్లు

మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు మెటా అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని పౌర సేవలు ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్ పథ్ లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ (ఒప్పందం) చేసుకున్నారు. మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి... మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను.



మాట ఇచ్చినట్టే వాట్సాప్ లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా నేడు మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని లోకేశ్ భరోసా ఇచ్చారు.మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

3 | బుధవారం, అక్టోబర్ 23, 2024 Wednesday, October 23, 2024 | ప్రజాభూమి | ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా/ విశాఖ

## ఘనంగా విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో అమ్మవారి సారె ఊరేగింపు

ప్రజాభూమి, విశాఖ పశ్చిమ



విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం కోరమండల్ గెట్ హనుమాన్ సంజయ్ కాలనీ నందు నేడు హనుమాన్ సంజీవ్ కాలనీ వెలసి ఉన్న అమ్మవారు బంగారు దుర్గమ్మ అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాపు తెలగ అధ్యక్షులు ఇండస్ట్రియల్ ఏరియా శ్రామిక శక్తి లేబర్ యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్ల నానాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆలయాన్ని ప్రారంభిం చడం జరిగింది ఈ సందర్భంగా పెద్దిరెడ్డిల నానాజీ ఆయన మాట్లాడుతూ అమ్మ రా ఆశీస్సులు పారిశ్రామిక ప్రజలు అందరిపై ఉండాలని కరుణాకటాక్షాలు సాంప్రదాయాలని ప్రతి ఒక్కరు కూడా మర్చిపోలేని విధంగా ఆ అమ్మవారి కటాక్షాలు ఉండాలని మరీ మరి కోరారు అనంతరం అమ్మవారికి హారి కార్యక్రమాన్ని నిర్వహించి తొమ్మిది రకాల స్వీట్లు తొమ్మిది రకాల పండ్లను అమ్మవారికి చీర జాకెట్ను సామాజి పరిరక్షణలో అమ్మవారికి అందజేసిన సందర్భంగా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ఉండాలని అమ్మవారి సన్నిధిలో అమ్మవారి జ్ఞాపికలు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ ఉద్దా భాస్కరరావు. పెద్దలు సూర్యారావు కోన రమణ. రాంబాబు . సూరి బాబు యానాపు రమణ. యానాపు శీను గ్రామ పెద్దలు మరియు మహిళలు యూత్ అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని అంత్యంత వైభవంగా కార్యక్రమం నిర్వహించారు

## అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి:

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గని శెట్టి డిమాండ్.

ప్రజా భూమి గాజువాక:




పరవాడ. మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అక్రమ లే అప్ ఎత్తివేయాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పరవాడ ఎలమంచిలి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అభిజిత్ యాజమాన్యం అక్రమ లే అప్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని వెయ్యి మంది కార్మికులను రోడ్డు పాలు చేయడం దుర్మార్గం అన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారంగా వెంటనే యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలని ఎస్సీ జెడ్ డెవలప్మెంట్ కమిషనర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అభిజిత్ యాజమాన్యంవిధించిన అక్రమ లే ఆఫ్ పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారంగా చెల్లదన్నారు. వెంటనే కార్మికులందరినీ యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ లే అప్ ప్రకటించి కార్మికులకి అభద్రత భావం కలిగించిన యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గేదెల అప్పారావు, కన్నూరు నాయుడు, జి. శ్రీను, ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## యూట్యూబ్ న్యూస్ జర్నలిస్టులను అందరి జర్నలిస్టుల వలే గుర్తించి, రాయితీలు కల్పించాలని విన్నపం

ప్రజా భూమి గాజువాక




ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా యూట్యూబ్ న్యూఛానల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టులుయూనియన్ రిజిస్ట్రేషన్ చేసిన సంఘం నమస్కరించి వ్రాయునది ఏమనగా.మేము అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అయినటువంటి యూట్యూబ్ వేదికగా చేసుకొని, దాదాపుగా 300 మంది యూట్యూబ్ న్యూస్ ఛానల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టుల యాజమాన్యం, ఆయా ఛానల్లలో వివిధ హోదాలలో జిల్లాలు, నియోజకవర్గం, మండలాల వారీగా దాదాపుగా 2000 మంది జర్నలిస్టులు నిరంతరం ప్రజల, ప్రభుత్వ, రాజకీయ వార్తా సేకరణ చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా విధులు నిర్వహిస్తూ, శ్రమిస్తున్నాము. అయినప్పటికీ యూట్యూబ్ ఛానెల్స్ జర్నలిస్టులకు ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు. ప్రభుత్వ పథకాలు అందుబాటులో లేవు. ఛానల్కు సంబంధించి పూర్తి న్యూస్ ఛానల్స్ అన్నీ కూడా పూర్తి హక్కులను, సంబంధించిన అధికారిక ధృవీకరణ పత్రాలను పొంది నడుపుచున్నాము. యూట్యూబ్ న్యూస్ ఛానల్ నిర్వాహకులకు వివిధ హోదాలలో ఉన్న విలేకరులకు తగు న్యాయం చేయాలని, ప్రభుత్వ పథకాలు, అక్రిడేషన్, ప్రభుత్వ గుర్తింపు పొందే విధంగా అడుగులు వేయాలని మిక్కిలి వినయంగా కోరుచున్నాముయ్యూటూబ్ న్యూస్ ఛానల్స్ నిర్వహిస్తున్న యాజమాన్యం, ఆయా ఛానల్లలో వివిధ హోదాలలో వున్న విలేకరులు, గతంలో అనేక ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్స్, పత్రికలలో పనిచేసి పని వత్తిడి, ఆదాయం లేక యాజమాన్య ఒత్తిడి తాళలేక, జర్నలిజంపై ఆశక్తి కోల్పోలేక, స్వతహాగా యూట్యూబ్ న్యూఛానల్స్ తో ప్రజలకు వార్తలు అందించడం జరుగుతుంది కావున మాకు కూడా ఇతర మీడియా జర్నలిస్టుల వలె గుర్తించి అక్రిడేషన్స్, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.తమరు మాకు తగిన గుర్తింపు నిచ్చి మమ్ము ఆదుకోవాలని కోరుతున్నాము.

## రుషికొండకు వెళ్లిన పవన్ కల్యాణ్

:ప్రజా భూమి గాజువాక



విజయనగరం జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ కొద్దిసేపటి క్రితం రుషికొండ ప్యాలెస్ కు వెళ్లారు. అక్కడ భవన నిర్మానాన్ని పరిశీలించారు. విశాఖ నగరంలో ఉన్న రుషికొండకు వెళ్లిన పవన్ కల్యాణ్ అక్కడ కార్మికులతో మాట్లాడారు.రుషికొండ భవనంలో కొందరు రోజు వారీ కూలీలు పనిచేస్తున్నారు. వారితో మాట్లాడి స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు విజయనగరం జిల్లాలో గొర్ల గ్రామంలో పర్యటించారు. అతి సార బాధితులను పరామర్శించారు. మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. అక్కడ అధికారులతో మాట్లాడి సమస్య తలెత్తడానికి గలకారణాలను అడిగి తెలుసుకున్నారు. రక్షిత మంచినీటి సరఫరాను నిరంతరం సరఫరా చేయాలని చెప్పారు. అంతే కాదు గొర్ల గ్రామంలో వైద్య శిబిరాన్ని మరికొంత కాలం పాటు కొనసాగించాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించనున్నారు.

## పెందుర్తి నియోజకవర్గంలోని ప్రయాణికుల సౌకర్యార్థం

ప్రజా భూమి గాజువాక



సింహాచలం డిపో నుండి కాకినాడ, రాజమండ్రి మరియు విజయవాడ వెళ్ళుటకు వయా పెందుర్తి, సబ్బవరం, అనకాపల్లి మీదుగా ప్రత్యేక బస్ సర్వీసులు మంజూరు చేయవలసినదిగా APSRTC ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ రావుకి 22ఉదయం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి ప్రతిపాదనలు సమర్పించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు అందుకు వారు సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలను పరిశీలస్తామని హామీ ఇచ్చియున్నారు.

## 1లక్ష 44 వేలకు పైగా బాధితులకు రూ. 235.72 కోట్లు ఖాతాలలో జమ

- పరిశీలనలో 2,478 ధరఖాస్తులు 476 ధరఖాస్తుల బ్యాంకు ఖాతాల విఫలం...
- ఈనెల 24వ తేదీలోగా ప్రతి బాధితులకు నష్టపరిహారం అందించేలా చర్యలు..
- బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..
- జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా.

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఇటీవల వరద ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 1 లక్ష 44 వేల 672 మంది బాధితుల ఖాతాల్లో రూ. 235 కోట్ల 72 లక్షల నగదు జమచేయడం జరిగిందని, పెండిరగ్లో ఉన్న 2,478 ధరఖాస్తులను పరిశీలించి నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసకుంటున్నామని, బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. అధక వర్షాలు, బుడమేరు వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లింపులపై మంగళవారం నగరంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ నిధిమీనా, డిఆర్వో వి. శ్రీనివాసరావుతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో సెప్టెంబర్ నెలలో సంభవించిన అధిక వర్షాలు,బుడమేరు వరద ప్రభావంతో జరిగిన నష్టంలో భాగంగా హౌసింగ్, ఎయ్ఎస్ఎంఇ, వాహనాలు, తదితర విభాగాలకు సంబంధించి 1లక్ష 44 వేల 672 మంది వరద ప్రభావిత బాధితులకు 235 కోట్ల 72 లక్షల నగదు లబ్దిదారుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. 179 గ్రామ వార్డు సచివాలయాలలో వరద గణన జాబితాల ప్రచురణతో పాటు అదనంగా వచ్చిన ధరఖాస్తులను పిజిఆర్ఎస్ ఫ్లడ్ మాడ్యూల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఆధార్తో బ్యాంకు ఖాతా అనుసంధానించబడిన బ్యాంకు ఖాతాలకు నేరుగా పరిహారం జమ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు ఖాతాలు అనుసంధానం కాని 476 ఖాతాలను అనుసంధానం చేసి చెల్లింపుల ప్రక్రియ జరిపేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీటితో పాటు ఇంకనూ పరిష్కరించవలసిన 2,478 ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 24వ తేదీలోగా ధరఖాస్తులను పరిష్కరించి అర్హులైన బాధితుల ఖాతాలలో నష్ట పరిహారం చెల్లింపులు చేయనున్నామన్నారు. నష్టపోయిన ప్రతి బాధితునికి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఏ ఒక్కరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం తప్పని సరిగా అందుతుందన్నారు. ఏ ఒక్క బాధిత కుటుంబానికి పరిహారం అందకుండా మిగిలిపోకూడదనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాదర్శకమైన చర్యలు తీసుకు న్నామని ఈనెల 24వ తేదిలోపు బాధితుల ఖాతాలలో ఆర్థిక సహాయాన్ని అందించేలా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నష్ట పరిహారం అందించడం జరుగుతుందని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు

## నోటీసులు ఇవ్వడం తగదు: ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



పన్ను బకాయిలు కట్టాలంటూ దుర్గగుడి ఈవోకు మున్సిపల్ అధికారులు నోటీసు ఇవ్వడం సబబు కాదని ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలను కొండ శివాజీ అన్నారు.. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన రాజగోపురం, మల్లిఖార్జున మహామండపంపె, సీవీ రెడ్డి ఛారిటీస్ స్థలంలో ఉన్న కట్టడాలపై ఆస్తి పన్ను విధిస్తారా? గతంలో దేవాదాయ శాఖ కమిషనర్ హిందూ ధార్మిక సంస్థలకు చెందిన నిర్మాణాలకు నోటీసులు ఇవ్వరాదని ఇచ్చిన ఉత్తర్వులను నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోరా? భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వాటికి పన్నులేంటి? ఇదేమన్నా వ్యాపార సముదాయాలు అనుకున్నారా? రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన ఇటువంటి దేవస్థానాలు వేటికి పన్నులు కట్టమంటూ నోటీసులిచ్చిన దాఖలాలు లేవన్నారు. ధార్మిక సంస్థల యెడల వ్యాపార ధోరణితో నగరపాలక సంస్థ వ్యవహరించడం అన్యాయం, అక్రమమన్నారు.కనకదుర్గమ్మ వారి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా నగరపాలక అధికారులు వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. నగరపాలక అధికారులకు చేతనైతే పారిశుధ్యం, డ్రెయినేజీ, మంచినీరు సరఫరాకు సంబంధించి రైల్వేకి అందిస్తున్న సేవలకు సంబంధించి రావాల్సిన కోట్ల రూపాయల పన్ను బకాయిలను వసూలు చేయాలి. నగరపాలక సంస్థ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న రైల్వే డీఆర్ఎం ఆఫీసుకు వెళ్లి ఈ విషయమై నోటీసులివ్వాలన్నారు.తగదు నమ్మా... అంటూ అమ్మవారి సన్నిధికి వచ్చి... పన్నులు కట్టమంటూ కార్పొరేషన్ అధికారులు నోటీసులు ఇవ్వడం అమ్మవారి భక్తుల మనోభావాలను గాయపర్చినట్లేనని తక్షణం ఈ విషయమై మున్సిపల్ శాఖ మాత్యులు స్పందించాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ అధికారుల దుందుడుకు చర్యల్ని అడ్డుకోవాలని. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన కట్టడాలపై తక్షణ పన్నులు రద్దు చేయాలన్నారు.

## మురారి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించిన ఏపీ పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్ కుమార్





ప్రజా భూమి గండేపల్లి

దళారీలు, మధ్యవర్తులు,మిల్లర్ల చేతిలో రైతులు మోసపోకూడదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ కుమార్ అన్నారు.గండేపల్లి మండలం మురారి గ్రామ సచివాలయ ఆవరణలో మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నిరుత్సాహం పడవద్దు అని, కూటమి ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరుగుతుందని, రైతులు ధాన్యం అమ్మిన అతి కొద్ది రోజులలోనే రైతులు అకౌంట్లోకి సొమ్ములు పడేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మీ ధాన్య%శీ% నూర్చిన వెంటనే రైతు సేవా కేంద్రానికి తెలియజేస్తే అక్కడ సంచులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ రైతు పడే కష్టం చాలా పెద్దదని ఆ కష్టానికి తగ్గట్టే రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ మాట్లాడుతూ రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ లను మనం పేపర్ లోనూ, టీవీల లోనూ చూడడమే కానీ గ్రామాలలో జరిగే మీటింగ్ లో ఎన్నడు చూడలేదన్నారు. కార్యక్రమానికి విచ్చేసే కొద్ది సమయం ముందే చైర్మన్ సుధీర్ కుమార్ మురారి గ్రామ రైతులు అందర్నీ కలుసుకొని, రైతాంగానికి ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకుని, ఆయనే స్వయంగా రాసుకుని, ఈ సమస్యలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని రైతులందరికీ హామీ ఇవ్వడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా వసంత్ తెలియజేశారు. రైతే రాజు రైతే రాజు అని ఎప్పుడూ చెప్తూనే ఉంటారు. కానీ ఆ రైతు రాజు అయిన సందర్భాలు ఎక్కడా ఇప్పటి వరకు కనిపించలేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చే భరోసా తో నిజంగా రైతు రాజు అవుతాడని ఈ సందర్భంగా తెలియజేశారు. చైర్మన్ మన సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతు సోదరుల సమస్యలన్నీ తీరుస్తారని రైతాంగం అందరి తరపున కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల ఆనందబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్లు తుమ్మల పద్మజాలక్ష్మి, కదలి ఈశ్వరి, బోడపాటి శివ దత్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయకుమార్, జిల్లా రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ సున్న రామకృష్ణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు,జడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగ తాయారు బాబు, ఎంపీపీ చలగళ్ల దొరబాబు,కందుల చిట్టిబాబు ఎంపీడీవో నాతి బుజ్జి, తహసిల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి, కార్యదర్శి పోతుల శిరీష, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహన సదస్సు

### హాజరైన జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ చిరంజీవి రాజు, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన జరిగిన ఉభయగోదావరి జిల్లా పట్టబద్దుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర పట్టబద్దుల ఎమ్మెల్సీ చిరంజీవి రాజు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కుటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ముఖ్య అతిథిగాలు హాజరయ్యారు. జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జడ్పిటిసిగా ఎంపీపీగా పనిచేశానని పార్టీకి విధేయుడుగా పని చేశానని నన్ను పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిందని జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి కార్యకర్తలు పనిచేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ చిరంజీవి రాజు మాట్లాడుతూ ఈరోజు శాసనసభలో 164 మందితో బలంగా ఉన్న కూటమికి శాసనమండలిలో బలం లేదని ఈరోజు పార్టీ కోసం 30 సంవత్సరాల గా పని చేస్తూ అనేక పదవల్ని అలంకరించి ఈరోజు పార్టీ అధిష్టానం ఆయనను గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని మీరందరూ కష్టపడి పనిచేసి రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నా పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు నాకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వడం జిల్లాలోనే కాదు ఇతర జిల్లాల్లో కూడా కార్యక్రమాలు చేసినప్పుడు నియోజవర్గం లో కార్యకర్తలు ఏ విధంగా నాకు అండగా ఉన్నారో అదేవిధంగా నేను జిల్లా అధ్యక్షుడు అయినప్పటి నుండి నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన పే రా బత్తుల రాజశేఖర్ ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ కాబట్టి మీరందరూ నేను పోటీ చేస్తే ఏ విధంగా కష్టపడతారో అదే విధంగా కష్టపడి అత్యధిక మెజార్టీతో రాజశేఖర్ ని ఎమ్మెల్సీగా చేసుకుని ప్రతి ఒక్కరూ ఓట్లు నమోదు చేసి రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని నవీన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, తోట రవి, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, కందుల చిట్టిబాబు, అడప భరత్, జంపన సీతారామచంద్ర వర్మ, పైడిపాల సూరిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, బస్వ చిన్నబాబు, యర్రంశెట్టి బాబ్జి, అధిక సంఖ్యలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో యువతి ఆత్మహత్య

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది పిఠాపురం ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ దగ్గర ఒక్క ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య యువతి . కుటుంబ కలహాలు నైపుణ్యంలో అనుసూ రి సత్యవతి 25 ఉరేసుకుని ఆత్మహత్య తీసుకున్న యువతి . భర్త ఆటో డ్రైవరు ఇద్దరు సంతానం .సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## పోలవరం సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకెళ్లిన బాలరాజు

### జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కి స్వాగతం తెలియజేసిన కూటమి ఎమ్మెల్యేలు.




**ప్రజా భూమి, జీలుగుమిల్లి**
పోలవరం నియోజకవర్గంలోని చేయవలసిన పనులు ఉన్న సమస్యలను పౌరుసరఫరాల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి నాదెండ్ల మనోహర్ దృష్టికి పోలవరం శాసనసభ్యులు బాల రాజు తీసుకుని వెళ్లారు. ఏలూరు జిల్లాకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఆహార పౌరసరాఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్‌కి పోలవరం నియోజకవర్గం తరుపున స్వాగతం తెలియజేస్తూ, ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కూటమి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి, పాలనకు సంబం దించిన అంశాలు మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లిన కూటమి శాసన సభ్యులు, జిల్లా ఉన్నతా ధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సహ ఉద్యోగుల ఆర్థిక సహాయం

### వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



**ప్రజాభూమి, వేలేరుపాడు**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృత్యువాతకు గురైన మండలంలోని రుద్రంకోట గ్రామానికి చెందిన గాదే అనిల్ కుమార్ కుటుంబానికి సహ ఉద్యోగులు ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ, భార్య ఇద్దరు పిల్లలను పోషిస్తున్న అనిల్ కుమార్ అనుకోకుండా జరిగిన రహదారి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. దీనితో స్పందించిన అదే సంస్థలో పనిచేస్తున్న ఖమ్మం భద్రాచలం కరీంనగర్ వరంగల్ కర్నూలు తమిళనాడు ప్రాంతాలలో పనిచేస్తున్న ఆగ్రో గ్రూప్ ఎంప్లాయిస్ అందరూ కలిసి 1,42, 116 లు మంగళవారం రుద్రంకోట లోని మృతుని గృహానికి వచ్చి, కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ, అనిల్ కుమార్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని నష్టం చేకూర్చిందని, తాము ఓ మంచి మిత్రుడిని కోల్పోయామన్నారు. ఏదో విధంగా ఆ కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో అందరం కలిసి తమ తహతకు తగ్గ నగదు జమ చేసి తమ సహ ఉద్యోగి అయిన అనిల్ కుమార్ కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. సహాయాన్ని అందుకున్న బాధిత కుటుంబీకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాత్రికేయ మిత్రుడు రమేష్‌కి నివాళులు



**ప్రజా భూమి, కామవరపుకోట**
వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చిలుకూరి సుబ్బారావు తనయుడు చిలుకూరి రమేష్ అనారోగ్యంతో సోమ వారం రాత్రి మృతి చెందారు. రమేష్ మృతదేహానికి పలువురు నాయకులు పాత్రికేయులు నివాళులర్పించారు. రమేష్ జంగారెడ్డి గూడెం, కామవరపుకోట లో ఒక ప్రముఖ పత్రికకు రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. అలాగే రమేష్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ హార్డ్వేర్ చేయడంలో దిట్టగా పేరు పొందారు. నివాళులర్పించిన వారిలో సొసైటీ మాజీ అధ్యక్షులు గంట సత్యంబాబు, మాజీ జెడ్పీటీసీ గంట సుధీర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ, సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు, జనసేన నాయకులు బొబ్బిలి వీంబాబు, వైసీపీ నాయకులు డాక్టర్ రామకృష్ణ, నానాది సాగర్, కొవ్వూరి భాగ్యరాజ్, పుర ప్రముఖులు అయితం మహేష్, వేములు జగన్, బండారు ప్రసాద్, గరగా నరసింహ రావు, షేక్ ఇబ్రహీం, కొండూరు సురేష్, వాసా సుబ్రహ్మణ్యం పాత్రికేయ మిత్రులు ఉస్సే లక్ష్మీనారాయణ, అచ్యుత రాము, వీరమల్ల మధు, వంద వాసు శ్రీనివాస్, మామిడి శెట్టి ప్రసాద్, ఉడా కృష్ణ ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్, నాగరాజు, నాగసూరి బాలు, శ్రీహరిబాబు, వెంకట్, ప్రవీణ్, మురళి పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కారణంగా ఉన్న మద్యం షాపును అక్కడి నుంచి తొలగించాలి



**ప్రజాభూమి, వి.ఆర్.పురం.**
మండల కేంద్రం రేఖపల్లి గ్రామంలోని ప్రజలకు ఇబ్బంది కారణంగా ఉన్న మద్యం షాపును తక్షణమే అక్కడ నుంచి తొలగించాలని భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) జిల్లా కార్యదర్శి వి.పద్మ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో రేఖపల్లి గ్రామంలో ప్రజలకు ఇబ్బంది కారణంగా ఉన్న మద్యం షాపు వద్ద అర్ధగంట పాటు ధర్నా నిర్వహించి, అక్కడ నుండి తాసిల్దార్ కార్యాలయం వద్ద 30 నిమిషాల పాటు కార్యాలయం ముందు మహిళలు నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ మాట్లాడుతూ రేఖపల్లి గ్రామంలోని ప్రభుత్వ వైద్యాలయం, మరోపక్క ప్రార్థన మందిరం మరోపక్క సాయిబాబు ఆలయం మెయిన్ రోడ్డుపై మద్యం షాపు ఏర్పాటు చేయటం ఎంతవరకు సబబు అని, మహిళలు నిత్యం అవసరాల కోసం విద్యార్థులు కాలేజీకి, హై స్కూల్ కి ఆ రహదారి వెంట తిరుగుతారని, చుట్టుపక్కల గృహ నివాస దారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అధికారులకు పోలీసు వారికి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవట్లేదని, ఇట్టి మద్యం షాపును తక్షణమే అక్కడ నుండి తొలగించి ఊరికి చివర ప్రాంతంలో పెట్టాలని, లేనిపక్షంలో ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని పెద్ద ఎత్తున మహిళ సంఘాలను కూడగట్టి ధర్నాకు దిగుతామని ఆమె హెచ్చరించారు. ఈమేరకు స్థానిక తహశీల్దార్ సరస్వతి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. అక్కడి నుండి మద్యం షాపును తొలగిస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పూనెం.సరోజిని, రేవు గంగాభవాని, ముత్యాల. గాయత్రి, రేపు. సావిత్రి, వడ్డానపు.లక్ష్మి, ముంజపు. వెంకటరమణ, ముత్యాల. వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం.సస్యరక్షణ పై రైతులకు సూచనలు

**ప్రజాభూమి బుట్టాయగూడెం.**
మండలంలోని పలు గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న పంటలను శాస్త్రవేత్తల బృందం పరిశీలించి, సస్య రక్షణ పై రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు మంగళవారం కామయకుంట, రాజానగరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి డి. ముత్యాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు శాస్త్రవేత్తల బృందాలు వివిధ రకాలైన పంటలు వరి, అపరాలు, మొక్కజొన్న వంటి పంటలను పరిశీలించినట్లు చెప్పారు. అన్ని రకాల పంటలు బాగున్నాయని, వరి పంటలో అక్కడక్కడ అగ్గి తెగులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గమనించి, దాని నివారణకు రైతులకు సూచనలు చేశారని ముత్యాలరావు చెప్పారు. తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే రసాయనిక చేయాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రైతులు మొక్కజొన్న పంట సాగు ప్రారంభించడం జరిగిందని, రబీ సీజన్లో మొక్కజొన్న పంటను కత్తెర పురుగు ఎక్కువగా ఆశించి పంటను నాశనం చేస్తుందని, రైతులు మొక్కజొన్న పంట నాటిన వారం రోజుల నుండి ప్రతిరోజు కూడా పంటను జాగ్రత్తగా గమనించాలని, మొక్కజొన్న పంటలో రెండు ఆకుల దశ నుంచి ఈ కత్తెర పురుగు ఆశిస్తుందని, పంటను నాశనం చేస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కత్తెర పురుగు గుడ్లు మొక్కజొన్న పంట ఆకుల అడుగు భాగంలో ఉండుట గమనించ వచ్చని తెలిపారు. ఆ విధంగా పురుగులు ఉన్నట్లు గమనించినట్లయితే వేప కషాయం మరియు వేప నూనె వంటి వాటిని వినియోగించి ఈ కత్తెర పురుగును సమర్థవంతంగా నివారించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వెంకటరామన్నగూడెం శాస్త్రవేత్తలు వి. దీప్తి , డాక్టర్ పి. విజయలక్ష్మి , పట్టు పరిశ్రమ శాఖ అధికారి పి. సత్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు, పశు సంవర్ధక సహాయకులు సహాయకులు, గ్రామ రైతులు తామ సింగారమ్మ, రమణ, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి

### ఐఎఫ్ టీయు జిల్లాఉపాధ్యక్షుడు ఎస్. రామ్మోహన్..

**ప్రజాభూమి బుట్టాయగూడెం.**
ఏలూరు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాలు విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రామ్మోహన్ డిమాండ్ చేశారు.స్థానిక సామాజిక ఆసుపత్రి వద్ద పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది జీతాలు యొక్క బిల్లులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న వారికి జీతాలు ఇవ్వకపోవడం , ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నారు. కార్మికులు హాస్పటల్లో సానిటరీ కార్మికులుగా పని చేయించడం కాదు, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలనేటువంటి ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉండాలని అన్నారు కార్మికులకు గత ఆరు నెలల నుండి జీతాలు పెండింగ్ లో ఉండడంవల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పారిశుద్ధ్య కార్మికులను జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ చేయాలని, పిఎఫ్, ఈ ఎస్ ఐ, బోనస్ లను కూడా కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు . గత మూడు రోజుల నుండి పారిశుద్ధ్య కార్మికులు నిరసన, ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే నిర్వాదికంగా చెప్పారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు ఎం కృష్ణ, ఎస్ ధర్మరాజు, ఎం సత్యవతి, ఎం సుందరమ్మ , ఎం సుజాత , కే లక్ష్మి, కె.వంశీ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## మూడవ రోజుకు చేరిన పారిశుద్ధ్య కార్మికుల నిరసన

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**
పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ పిలుపు మేరకు స్థానిక సామాజిక ఆసుపత్రి పారిశుద్ధ్య సిబ్బంది తలపెట్టిన నిరసన కార్యక్రమం మూడవ రోజుకు చేరింది. సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కారం దారయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పాల్గొని, మాట్లాడుతూ అత్యవసర సేవల్లో భాగంగా ఎల్లవేళలా ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 6 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమని మండిపడ్డారు. సానిటైజేషన్ వర్కర్లకు గత ప్రభుత్వం రూ 4కోట్లు చెల్లించాల్సి ఉండగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.3కోట్లు కార్మికులకు జీతాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి మొత్తం 7 కోట్ల రూపాయలు పారిశుద్ధ్య కార్మికులకు రావాల్సి ఉండగా కాంట్రాక్టర్లకు అవి చెల్లించకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు పారిశుద్ధ కార్మికులకు మొండిచేయి చూపిస్తున్నారని ఆయన తెలిపారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐఐ, కోసం జీతంలో డబ్బులు కట్ చేసుకుంటూ వాటిని కార్మికుల పిఎఫ్ ఖాతాలకు జమ చేయడం లేదని సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి,పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేసి ఆరు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఐఎఫ్టీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రామ్మోహన్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ధర్మరాజు, టి కృష్ణ, ఎం సత్యవతి, ఎం సుందరమ్మ, ఎం సుజాత, కె లక్ష్మి , కె వంశీ, జి జానుబాబు , చిన్నబాబు, పి. వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీలు పోరాడాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు.

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**
ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు తమ సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు పిలుపునిచ్చారు. కోట రామచంద్రపురం, ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆదివాసీ యోధుడు కొమరం భీమ్, ఆదివాసి ఆత్మబంధువు ఎస్ ఆర్ శంకరన్ ల జయంతి వేడుకలు ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . ముందుగా కొమరం భీమ్, శంకరన్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ మొడియం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐటిడిఏ డి వై ఈ ఓ కలుం నీలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన ఆదివాసి నాయకులు, పెద్దలు కొమరం భీమ్, ఎస్సార్ శంకరన్ ల వల్ల ఆదివాసిలకు జరిగిన మేలు గురించి కొనియాడారు.
షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కొరకు ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ కురసం దుర్గారావు, డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కొవ్వాసు శ్రీనివాసరావు, ఏ ఎం ఓ కొవ్వాసు శిరమయ్య, జాయింట్ సెక్రెటరీ తెల్లం లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తెల్లం రవి ప్రసాద్, మండలం సర్పంచుల చాంబర్ అధ్యక్షుడు కుంజా వెంకటేశ్వరరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పోడియం కొవ్వాదయ్య, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షుడు సోడెం నవీన్ కుమార్, తెల్లం రాజు, ఐటిడిఏ మరియు వైద్యశాఖ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారుతున్నా గిరిజన గ్రామాల్లో రహదారులు అభివృద్ధి చెందటం లేదు

**ప్రజాభూమి, వి.ఆర్.పురం:-**
ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ గిరిజన గ్రామాల్లో రహదారులు మాత్రం అభివృద్ధి చెందటం లేదని సిపిఎం మండల కార్యదర్శి సోయం బాబు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం శాఖా మహాసభలు మంగళవారం ములకనపల్లి గ్రామంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. ముందుగా ఆ గ్రామంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి నివాళులర్పించి గ్రామంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ములకనపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సోయం.చిన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ గిరిజన గ్రామాల్లో రహదారులు మాత్రం అభివృద్ధి జరగట్లేదని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవట్లేదని, తక్షణమే ఆర్ అండ్ బి రోడ్డు నుంచి నూనె చిన్న బుజ్జి ఇంటి వరకు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పెద్ద బుజ్జి ఇంటి వరకు సి సి రోడ్డు వేయాలని, కారం గుంపులో కంకర్ రోడ్డు వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న తుని ఆకు బోనస్లు ఇవ్వాలని సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు బోనస్లు ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని, బంగారు గూడెం, జల్లివారిగూడెం లో గల వాగుపై హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేసి నిర్మించాలని, ప్రజలు రహదారులు లేక ఎటు వెళ్ళాలన్నా ఇబ్బందులు పడుతున్నారని, రహదారులు మంజూరు చేయించి వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నూతనంగా శాఖ కార్యదర్శిగా బంగారు. ప్రసాద్ ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవల. మారయ్య, నూనె. నాగేశ్వరరావు, నూనె. దేసయ్య, నూనె. తమ్మయ్య, సవలం. కన్నయ్య, నూనె. బూబమ్మ, నూనె. అశ్వని, నూనె. జోగారావు, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
కాకినాడ

## అల్లి పూడిలో ఆరంభమైన గైరమ్మసంబరాలు

ప్రజా భూమి కోటనందూరు



కోటనందూరు మండలం అల్లి పూడిలో గైరమ్మ సంబరాలు మొదలయ్యాయి. గ్రామీణుల ఆరాధ్య దైవం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవాలు గైరమ్మ సంబరాలుగా నిర్వహి స్తుంటారు. పదిహేను నుంచి నెల రోజుల పాటు ఉత్సవాలు జరుపుకుంటారు. ఇవాళ్టీ నుంచి అల్లి పూడిలో వేడుకలకు శుభారంభం చేసారు.గౌరీ పరమేశ్వ రులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుతో రామాలయానికి వెళ్ళిఅక్కడ దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించారు

## ప్రశంసలందుకుంటున్న అలయెన్స్ క్లబ్ సేవలు

### సాయి వృద్ధాశ్రమానికి ఫ్యాన్లు బహుకరణ

ప్రజా భూమి తుని



తుని అలయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందు వరసలో నిలుస్తుంది .పట్టణంలో ఏకార్యక్రమైనా మేము న్నామని క్లబ్ ప్రతినిధుల సేవా దృక్పథం ప్రశం సలందు కుంటున్నారు. తాజాగా వృద్ధాశ్రమంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోరుకొండ సత్యనారాయణ, వి.ఎస్.ఆర్ ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో పెంటకోట రోడ్డులో గల సాయి వృద్ధాశ్రమానికి అలయెన్స్ క్లబ్ ఫ్యాన్లు బహుకరించింది.అలాగే వృద్ధులకు అల్పాహారం, పండ్లు అందజేసారు. ఈకార్యక్రమంలో కోశాధికారినూకయ్యశెట్టి, సభ్యులుకుసుమంచి సత్యనారాయణ, డి.వెంకటేశ్వ రావు, కంకిపాటి రామం, నెల్లిపూడి రాజబాబు, బత్తుల నాగేశ్వర రావు, పద్మనాభం,శివాజీ, కోటేశ్వరరావు,రమణ, ఆశ్రమం నిర్వాహకులు గోపాలరావు పాల్గొన్నారు

## డబ్బులిస్తావా... పక్కలోకి వస్తావా..!

### ఫీల్డ్ అసిస్టెంట్ పై జనసైనికులు వేధింపులు.....

### ఆత్మహత్యయత్నం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ సునీత

ప్రజా భూమి కరప



పెనుగుదురు ఫీల్డ్ అసిస్టెంట్ పూలపకుర సునీత పై జనసైనికులు వేధింపులు ఎక్కువవ్వడం తో భరించలేక మంగళవారం తెల్లవారు జామున నిద్రమాత్రలు, టైల్స్ లోకి వాడే గమ్ ను కలుపుకుని త్రాగడం తో కుటుంబ సభ్యులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు కాకినాడ ప్రభుత్వ ఉన్నత ఆసుపత్రి యందు వైద్యులు చికిత్స ను అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే... ఎన్ ఆర్ జి ఎస్ లో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వరిస్తున్న పూలపకూర సునీత ను కరప మండలానికి చెందిన కొందరు జనసేన నాయకులు ఉపాధి హామీ పథకం లో దొంగ మస్తార్లు వేసి నెలకు రూ. 20 వేలు తమకు ఇవ్వాలని గత మూడు నెలలుగా వేదిస్తున్నారని వారిలో ఒక నాయకుడు అయితే తనతో సన్నిహిత్యం గా ఉండాలని, తన కోరిక తీర్చాలని వేధిస్తున్నాడని ఆమె తన భర్త వీరబాబుకి చెప్పి మనస్థాపం చెంది ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు ఆమె భర్త వీరబాబు తెలిపారు , మరో జనసేన నాయకుడు ఆమెని కుల దూషణ చేస్తూ మనసునొచ్చుకునే విధంగా మాట్లాడుచున్నాడని కూడా చెప్పినట్లు ఆయన తెలిపారు.తన భార్య సునీత ఆత్మహత్యయత్నానికి కారణమైన వారిపై జనసేన అధినేత రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ సునీత భర్త వీరబాబు విజ్ఞప్తి చేశారు.

## పాదగయ పుష్కరిణికిలో కలుషితమైన నీరు తొలగింపు

### పాదగయ లో ఉన్న పిండ ప్రధాన వ్యక్తపదార్థాలు తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రెండో కాశీగా పిలవబడుతున్న శ్రీ ఉమా శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి. పదోవ శక్తి శక్తిపీఠం గా పిలవబడుతున్న స్త్రీ పురోహితిక దేవి వారిలా. పిఠాపురం పాదగయ పుష్కరిణికిలోపిండ ప్రదానం కార్యక్రమములు అదికసంఖ్యలో జరుగుట వలన పుష్కరిణిలో వ్యర్థ పదార్థాలు ఉండడంవల్ల మీరు కలుషితం అవడంతో ఈరోజు నీటిని బయటకు మోటర్ ద్వారా పంపుతున్నారు. వ్యర్థ పదార్థాలు తీయడానికి కూలి పని వాళ్లతో తీస్తున్నారు. పాదగయపుష్కరిణిలో సిల్ట్ ను తొలగించారు ట్రాక్టర్లు లో బయటకు పంపించి పుష్కరిణి పరిసరాల ప్రాంతము శుభ్రం చేయుంచుట జరిగినదని, మహా పవిత్రమైన రెండో కాసిగా పిలవబడుతున్న పాత గయ క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కేశ్వర స్వామి వారి కార్తీక మాసం దృష్టి యందు ఉంచుకొని రేపటి నుండి నీరు నింపడం ప్రారంభిస్తారని.ఆలయ కార్యనిర్వహణాధి కారిగా కట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలియజేసి సారు. పాపగయ క్షేత్రం ఈవోగా ఈరోజు బాధ్యతలు స్వీకరించిన కట్నం జగన్మోహన్ శ్రీనివాస్కార్యనిర్వహణాధికారి గా బాధ్యతలు స్వీకరించారు.

## రామచంద్రపురంలో గురు స్వాములకు చిరు సత్కారం!!

ప్రజాభూమి,రామచంద్రపురం .

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో శాంతినగర్ లో గల కంచి సత్యానంద స్వామి అయ్యప్ప స్వామి పీఠంలోని కంచి సత్యానందం గురుస్వామి తో పాటు రాధాకృష్ణ మెడికల్స్ అధినేత అల్లక వెంకటేశ్వర రావు గురుస్వామికి సత్యానంద గురుస్వామి బృందంచే చిరు సత్కారాలు జరిగాయి. అయ్యప్పల శరణు ఘోషదో స్వామి నామాలతో స్వాగతం పలికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లక వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సత్యానంద గురు స్వామి ఏ విధమైన స్వార్థం లేకుండా అయ్యప్ప భక్తులకు మాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.





## రమణయ్యపేట జె. అన్నవరం ఆర్ అండ్ బి రహదారి పై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లకు జానవాణి లో పిర్యాదు

### చేసిన సి. పి.ఐ( ఎం. ఎల్ ) వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ బృందం.

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనహిణి ఫిర్యాదుల కార్యక్రమానికి ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి జె. అన్నవరం వరకు ఉన్న 13 కిలో మీటర్ ఆర్ అండ్ బి రహదారి అతి ప్రమాదకరం గా ఉందని వెల్లడిస్తూ సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ బృందం వినతిపత్రం ఇవ్వడం ద్వారా సోమవారం కలవడం జరిగిందని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శికోసిరెడ్డి గణేష్ రావు మంగళవారం తెలిపారు.ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామం నుండి జె. అన్నవరం గ్రామం వరకు ఉన్న 13 కి.లో. మీటర్లు పొడవు గల ఆర్ అండ్ బి రహదారి కాకినాడ జిల్లాతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించిన ఈ రహదారి గత 10 సంవత్సరాల నుండి కనీసం మారామత్తుకి కూడా నోచుకోకుండా వాహన చోదరులకు ప్రాణగండం తో ప్రయాణిస్తున్నారు. ఈ రహదారి లో ఇప్పటికే అనేక మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తూ ప్రాణాలు పోగొట్టుకున్న రన్నారు. అనేక వాహనాలు ప్రతీ నిత్యం ఈ రహదారి లో మారామత్తులు వస్తూ వాహనయజమానులకు అటు ఏలే శ్వరం ఆర్ టీ సి బస్సు లకు వేల నుంచి లక్షల్లో నష్టం తో పాటు ప్రాణాలు హరించుకు పోన్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు



గిరిజనులు వైద్య సహాయం కోసం అనాది కాలం నుంచి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి కి రావడం జరుగుతుంది. అయితే ఈ రహదారి రాష్ట్రం లోనే అతిచెండాలంగా ఉండటం తో ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డు సమస్యని పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ ఉన్నతాధికారులు పట్టించుకోవటం లేదని వారు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం లోని ఇంచార్జి గా ఈ వారం అయన ఉన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కి పిర్యాదు చేశామన్నారు . ఈ విషయం పై సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వంలో నవంబర్ 4 తేదిన ఆ రోడ్డు అడ్డంగా గోడకట్టుటకు కరపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ విషయమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరి కార్యాలయం వద్ద జనవాణి కార్యక్రమానికి ఇన్చార్జి గా ఈ వారం ఉన్న ఎమ్మెల్యే పంతం నానాజీ కి సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చెప్పారు . జన వాణి కార్యక్రమం ఇన్చార్జిగా ఉన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తక్షణం స్పందించి కాకినాడ జిల్లా ఆర్ అండ్ బి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎస్సీ కి చెర వాణి ద్వారా కాల్ చేసి తక్షణం గోతులు పూడ్చి రోడ్డును ప్రమాదాలు జరగకుండా చేయాలని ఆదేశం జారీచేసారు .ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లేనందున ఈ విషయం ఆయన దృష్టికి తీసుకువెళ్లి రోడ్డుకు శాశ్వత పరిష్కారం త్వరితగతిన నిర్వహిస్తామని అయన హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ నుండి ఏపీ రాష్ట్ర సచివాలయనికి వెళ్ళి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాలయం, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందన్నారు .ఇదే విషయాన్ని మంత్రి లోకేష్ కార్యాలయం సెక్రటరీ కి కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందనీ తెలిపారు . ప్రభుత్వ అధికారులు దీనిపై స్పందించకపోతే తదుపరి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సిపిఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు వారికీ తెలిపామన్నారు. అమరావతి,మంగళగిరి జనవాహిని కార్యక్రమాలకు హాజరైన వారిలో జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు, గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఆనంద్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నామని కోసిరెడ్డి గణేశ్వరరావు తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఓటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలుపొందించాలి

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ....

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమన్వయ కమిటీ సమావేశం ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతోపాటు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ , ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు , కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ , ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ , నియోజకవర్గ పరిశీలకులు డి వి వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రులను ఏ విధంగా గుర్తించాలి, వారి ఓటు ఎలా నమోదు చేయించాలి అనే విషయాలు ఈ సమావేశంలో చర్చించి, ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అనుసరించాల్సిన విధి విధానాలను పార్టీ శ్రేణులకు దిశానిర్దేశాన్ని ఎమ్మెల్యే సత్య ప్రభ సూచించారు. ఈ సమావేశానికి ఎన్డీఏ కూటమి నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూటకపు హామీలిచ్చిన ఎన్డీఏ కూటమి వాటి అమలులో ఆమడ దూరంలో ఉంది

### సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ బంగారు రాజు ఆరోపణ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరంలో సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొగత బంగార్రాజు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బుగత బంగార్రాజు మాట్లాడుతూ..డిసెంబర్ 4 వ తేదీన విజయవాడ లో నిర్వహించే ప్రజా హక్కుల ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వము అధికారం చేజిక్కించు కొనేవరకు ప్రజలపైకపట ప్రేమ చూపించి అబద్దాల హామీలతో గద్దెనెక్కిందని విమర్శించారు. జగన్ పాలన పై విసుగొచ్చి చెందిన ప్రజలు కూటమికి ఓట్లు వేశారు. అయితే ఎన్డీఏ కూటమి ప్రజలకు ఎన్నికల ల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు తీసుకొస్తున్నామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ,వాటిని అమలు చేయడంలో ఆమడ దూరంలో కుటమి ప్రభుత్వంఉందని ఆ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్న ఒక్క పించన్ పథకం మాత్రమే అమలు చేయ గలుగుతున్నారని ఆయన ఆక్షేపించారు . ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తున్నారని, ఈ కూటమిని గద్దె దింపాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అయిన కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయ్యి వుండి కూడా అక్కడ ఒక మహిళపై అత్యాచారం జరిగితే ఆయన పట్టించుకోలేదని దాని పై సిపిఐంఎల్ లిబరేషన్ పోరాటం చేసిందని బంగారు రాజు వివరించారు.ఈ సమావేశంలో ఆ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం..

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన "పిల్లి" దంపతులు

ప్రజాభూమి,కాకినాడ రూరల్



కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి తమ నివాసంలో మంగళ వారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడు దూడ దుర్గారావు కుటుంబ సభ్యులకు అందజేశారు.కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట లైట్ హౌస్ ప్రాంతానికి చెందిన దూడ దుర్గారావు కి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.77,470 లు మంజూరైంది.అందుకు సంబంధించిన చెక్కును కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.నిధులు లేకపోయినా ఆపదలో ఉన్న ఏ ఒక్క కుటుంబం బాధ పడకూడదన్న సదుద్దేశం తో తమ విజ్ఞప్తి మేరకు బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్లో భోజనాలు :తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, సురపు రెడ్డి నరేష్, మొగిలి గంగాధర్,గంధం శ్రీనివాస్,జనసైనికులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ ఏలేశ్వరం...



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని 20 వార్డులలో గుడ్ మార్నింగ్ ఏలేశ్వరం కార్యక్రమాన్ని నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం. సత్యనారాయణ పట్టణంలోని 20 వార్డులో గుడ్ మార్నింగ్ ఏలేశ్వరం కార్యక్రమాన్ని అధికార బృందంతో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అవార్డులో పారిశుద్ధ్య లోపం ఉన్న ప్రాంతాలను కూడా సందర్శించి శానిటేషన్ సిబ్బంది సహకారంతో ఆ పరిస్థితి నుండి ప్రజలకు మేలైన సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే మహిళలకు మెప్మా సిబ్బంది తో వారి సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవలు అందించడంలో ప్రభుత్వ అధికారులు బాధ్యతా యుతంగా పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఏలేశ్వరం నగర పంచాయితి నందు ఉన్న 18 వ వార్డుల లో గుడ్ మార్నింగ్ ఏలేశ్వరం కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలను అసౌకర్యాలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ తో పాటు , నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది, సచివాలయల సిబ్బంది శానిటేషన్ సిబ్బంది మెప్మా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్గా మేకల కృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మేకల కృష్ణ అనే నేను రెండు సంవత్సరాల క్రితం జనసేనపార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.2024 పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికలలో కాకినాడ పార్లమెంటుస్థాయిలో తుని,ప్రత్తిపాడు,పిఠాపురం అసెంబ్లీ నియోజవర్గాలకు సంబంధించిన కాకినాడ పార్లమెంటరీ అభ్యర్థి తంగళ్లో ఉదయ్ శ్రీనివాస్ గెలుపు కొరకు కృషిచేసినందుకు అదేవిధంగా అదేవిధంగా కూటమి తెలుగుదేశం అభ్యర్థులైన తుని,ప్రత్తిపాడు నియోజవర్గం యనమల దివ్య,వరుపుల సత్యప్రభరాజా గెలుపు నిమిత్తం తగు కృషి చేయడం వల్లన జనసేనపార్టీ తరపున కాకినాడ పార్లమెంటు నియోజవర్గస్థాయిలో తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ నా సేవలను గుర్తించిన పత్తిపాడు నియోజకవర్గం జనసేనపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు సిఫార్సు మేరకు ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్ గా నియమించారు.నన్ను ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్ గా నియమించినందుకు జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ కు కాకినాడ పార్లమెంటరీ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు ప్రత్తిపాడు నియోజవర్గం ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబుకు ,జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసుకు ప్రత్యేకమైన ధన్యవాదాలుతెలియజేస్తున్నాను అని తెలిపారు.



# అక్టోబరు 15 నుంచి 2025 జనవరి15 వ తేదీ వరకు జిల్లాలో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం



ప్రజాభూమి, రాజమహేంద్రవరం,

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగము వారి ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లాలో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం అక్టోబరు 15 నుంచి 2025 జనవరి15 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం గోడప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి పథకం యొక్క ప్రయోజనాలను తెలియ చేస్తూ, గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం కింద రెండు బీమా పథకాలు అన్నీ వర్గాల ప్రజలకి అందుబాటులోనికి తీసుకుని రావడం జరిగిందన్నారు. రాష్ట్ర లీడ్ బ్యాంకు ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ కార్యాలయం, తూర్పుగోదావరి జిల్లా వారి సహకారంతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు అయిన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కేవలం రూ.20/-లతో చెల్లింపు తో రూ .2,00,000/- లు ప్రమాద బీమా , ప్రమాదవశాత్తు సంభవించిన అంగవైకల్యమునకు కూడా బీమా వర్తించును. ఈ పథకం కింద వయస్సు 18-70 సం.ల వరకు బ్యాంక్ ఖాతా కలిగిన అందరూ అర్హులు అని తెలిపారు. ప్రతి సంవత్సరము ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం మొత్తము బ్యాంక్ ఖాతా నుండి చెల్లించబడును బీమా సం.ర కాలపరిమితి జూన్ 1వ తారీఖు నుండి మే 31వ తేదీ వరకు ఉంటుందని పేర్కొన్నారు.అదే విధంగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కేవలం రూ.436/- ల ప్రీమియం తో రూ.2,00,000/- జీవిత బీమా సౌకర్యం, వయస్సు 18-50 సం.ల వరకు బ్యాంకు ఖాతా కలిగిన అందరూ అర్హులు ప్రతీ సం.ము ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం మొత్తం బ్యాంక్ ఖాతా నుండి చెల్లించబడును బీమా సం.ర కాలపరిమితి జూన్ 1వ తారీఖు నుండి మే 31వ తేదీ వరకు వరకు ఉంటుందని పేర్కొన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరించిన కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డి వి ప్రసాద్, డి ఆర్ డి ఎ పిడి ఎన్ వి ఎస్ మూర్తి , ఇన్చార్జి డివిపివో ఎమ్. నాగాలత పాల్గొన్నారు.

# నామ వరం రెవిన్యూ గ్రామ సభలు హాజరైన కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాభూమి రాజానగరం




రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించే క్రమంలో సంబంధిత గ్రామాలకు చెందిన రెవిన్యూ రికార్డులతో హాజరు కావాలని , ఫిర్యాదులు చేసే వ్యక్తులు నిర్ధారిత పత్రాలు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం రాజానగరం మండలం నామవరం గ్రామంలో రీ సర్వే గ్రామ సభకు కలెక్టర్ హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి రైతులతో, భూ యజమానులతో ముఖా ముఖి మాట్లాడుతూ, రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా సర్వే పూర్తి అయిన గ్రామాల్లో వివిధ భూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. సంబంధిత గ్రామ సభలకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా నిర్వహిస్తూ భూ రికార్డులతో హాజరు కావాలని ఆదేశించారు. రీ సర్వే లో తలెత్తిన సమస్యలు పరిష్కారం దిశగా ఈ గ్రామ సభలు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో అభ్యంతరాలు పై భూమి వాస్తవ కొలతలకు, డాక్యుమెంట్ ప్రకారం ఉన్న కొలతలు, రీ సర్వే సందర్భంగా ఉన్న కొలతలు ఆధారంగా పరిశీలన చెయ్యడం జరుగుతుందన్నారు. సంబంధిత ఆర్జిదారులు సామూహిక పత్రం (కలెక్టివ్ డాక్యుమెంట్) తో రీ సర్వే గ్రామ సభలకు హాజరు కావాలని, గ్రామ సభలో చూపించాల్సి ఉంటుందని కోరడం జరిగింది. గ్రామ కంఠం భూములుకు చెందిన ఫిర్యాదులు అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, తహసిల్దార్ ఎన్ లక్ష్మీ లావణ్య, ఎంపిడివో ఝాన్సీ, వి ఆర్ వో లు, రెవెన్యు , పంచాయతీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు !

## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజాభూమి, రామచంద్రపురం.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ పేర్కొన్నారు.ఈమేరకు మంగళవారం ఆయన రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి సిఎస్ఆర్ నిధుల ద్వారా 50 నూతన బెడ్లు అందించి వాటిని ప్రారంభించారు ఈసంధర్బంగా మంత్రి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో వైరల్ జ్వరాలు సంభవిస్తున్నాయని 12 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు ఎక్కువగా జ్వరాలు బారిన పడి ఆసుపత్రులకు వస్తున్నారన్నారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రి అయినప్పటికీ ఆసుపత్రిలో 70 బెడ్లు మాత్రమే ఉన్నాయని అవి కూడా పాడైపోయి అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కానీ జ్వరాలు బారినబడిన రోగులు ఎక్కువమంది ఆసుపత్రికి వస్తుండడంతో బెడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆసుపత్రికి 50 నూతన బెడ్లను సమకూర్చడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు.వైద్యులు, సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులు చక్కగా నిర్వర్తిస్తున్నారని ఈసందర్బంగా కొనియాడారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కూటమి నేతలు,ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సక్షం అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు పై దృష్టి పెట్టాలి

**15 వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలి**

**సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తో సమన్వయ శాఖలు ప్రతిపాదనలు అందజేయాలి**

**మరుగుదొడ్ల నిర్మాణం, శుద్ధమైన త్రాగునీటి వ్యవస్థ, వాల్ పెయింటింగ్ లు 45 రోజుల్లో పూర్తి చెయ్యాలి**

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపం యొక్క సవాళ్లను పరిష్కరించడానికి సక్షం అంగన్వాడీ మరియు పోషణ్ 2.0 సమీకృత పోషకాహార మద్దతు కార్యక్రమం అమలు , 15 వ ఆర్థిక సంఘం నిధులతో అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలను మెరుగు పరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కోన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో " సక్షం అంగన్వాడీ మరియు పోషణ్ 2024-25 " అమలు చేస్తున్న తీరుపై సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో మెరుగైన వసతుల కల్పన కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ కు సక్షం పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చెయ్యడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరానికి గాను చేపట్టనున్న పనులను అనుసరించి చక్కటి ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ఐ సి డి ఎస్, ఇతర సమన్వయ శాఖలు, ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో అందజేసే ప్రతిపాదనలు అందుబాటులో ఉన్న నిధులను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఐ సి డి ఎస్ పిడి కె విజయ కుమారి మాట్లాడుతూ, జిల్లాలో 704 అంగన్వాడీ సొంత భవనాలు ఉండగా , 115 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 39 త్రాగునీటి వ్యవస్థ ఏర్పాటు చెయ్యాల్సి వుందన్నారు.టాయిలెట్స్, వాల్ పెయింటింగ్, త్రాగునీటి వ్యవస్థ కోసం నిధులను విడుదల చెయ్యడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. వాల్ పెయింటింగ్ అను బంధంగా చేపట్టాల్సిన పెయింట్ పనుల కోసం రూ.19,800, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం కోసం 36 వేల రూపాయలను, పోషన్ వాటికాస్ కోసం రూ 10 వేలు కేటాయించడం జరిగిందన్నారు. ఆమేరకు నిధులను ఫలవంతం అయ్యే విధంగా ఐసిడిఎస్, ఇంజనీరింగ్ విభాగాల , డ్వామా , గ్రామ పంచాయతి అధికారులు చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడంలో ఉపాధిహామీ పథకం మార్గదర్శకాలని అనుసరించాల్సి ఉంటుందన్నారు. వాటితో పాటు గా విద్యుత్ సరఫరా, త్రాగునీరు సరఫరా తదితర అంశాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఇందుకోసం 45 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు సరఫరా కోసం గ్రామ పంచాయతీ ద్వారా పైప్ లైన్లు ద్వారా త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో ఆర్ వో ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీటినీ చిన్నారులకు అంద చెయ్యాల్సి ఉంటుందఎన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ వాటికాస్ కాంపోనెంట్ కింద యూనిట్ ఖర్చు 10 వేల రూపాయలతో పచ్చని ఆకు కూరలు (8 రకాలు), ఔషధ మొక్కలు/ పండ్ల చెట్లు (5 లేదా 6 చెట్లు) పెంచాల్సి ఉంటుందనీ కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.ఈ క్రమంలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో సాంకేతికతతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు.ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటడం, వాటి పరిరక్షణదిశగా తగిన ప్రతిపాదన లతో రావాలని సూచించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో రైన్ హార్వేస్టింగ్ విధానం ను ఆచరణీయం చేసేలా చొరవ చూపాలని డ్వామా పిడి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్పిడి కే విజయ కుమారి, డ్వామా పీడీ ఆర్. నాగ మల్లేశ్వర రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ - బివి గిరి , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఏపీఈపిడిసియల్ ఎస్ ఈ- కే. తిలక్ కుమార్, ఇన్చార్జి డివిపివోఎమ్.నాగలత, సిడిపివోలు,ఇతర అధికారులు ఇంజినీరింగ్సహాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 83 నీటి సంఘాల ఎన్నికలకు 40 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 83 నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు 40 రోజుల కార్యాచ రణ ప్రణాళిక ప్రకారం షెడ్యూ ల్ విడుదల అయిందని ఆర్ మహేష్ కుమార్ మంగళవా రం ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లాలో 82o1 మేజరు ఒక మైనర్ నీటి వినియోగ దారుల సంఘాలు ఉన్నాయ న్నారు. జిల్లా వ్యాప్తంగా 14 డిస్ట్రిబ్యూటరీ సంఘాలు ఉండగా వీటిలో సెంట్రల్ డెల్టాకు సంబంధించి తొమ్మిది డిస్ట్రిబ్యూటరీ సంఘాలు 56 నీటి వినియోగదారుల సంఘా ల పరిధిలో ఉన్నాయన్నారు. అదేవిధంగా తూర్పు డెల్టాకు సంబంధించి ఐదు డిస్ట్రిబ్యూ టరీ సంఘాలు 27 నీటి వినియోగదారుల సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. సెంట్రల్ డెల్టాలో ఉన్న తొమ్మిది డిస్ట్రిబ్యూటరీ సంఘాల కు సంబంధించి ప్రాజెక్ట్ కమిటీకి ఎన్నికలు జిల్లా లోనే జరుగుతాయని, తూర్పు డెల్టాకు సం బంధించి ప్రాజెక్ట్ కమిటీకి ఎన్నికలు కాకినాడ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారన్నారు.కోనసీమ జిల్లా లోని 83 నీటి వినియోగ దారుల సంఘాల ఎన్ని కలకు సంబంధించి నోటిఫికేషన్- 1 అక్టోబర్21 విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సదరు ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ ఆధారిటీ కమిషనర్ విజయవాడ వారు జారీచేసియున్నారని తెలియచేశారు. ఆ మేరకు ఎన్నికలకు అనుగుణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పూర్తి షెడ్యూల్ ఈ క్రింది విధ%శీ%గా జారీచేయడ మైనదన్నా రు..సదరు ఎన్నికల ప్రక్రియ కు సంబంధించి ఓటరు జాబితా సిద్ధం చేయుటకు ప్రతి మండలానికి నీటి వినియోగ దారుల సంఘం పరిధిలో సంబంధిత తహశీల్దార్ల / డిటిను ఆథరైజ్డ్ అధికా రిగా ఆయకట్టు వివరాలు సరిచూచుటకు సంబంధిత నీటి పారుదల శాఖ తరపున సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లను నియమించడం జరిగినదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాదేశిక నియోజకవర్గాల యొక్క ప్రచురణకు అక్టోబర్ 31 గాను,ప్రాదేశిక నియోజకవర్గాలు అభ్యం తరాలు స్వీకరణ నవంబర్ ఒకటవ తేదీ నుంచి 2 తేది వరకు నిర్ణయించాం న్నారు. .ప్రాదేశిక నియోజకవర్గాల అభ్యం తరాలపై నిర్ణయం నవంబర్ 3 తేది నిర్ధారిం చారన్నారు..ప్రాదేశిక నియోజక వర్గాలు యొక్క తుది ప్రచురణ నవంబర్ 3తేది న ఉంటుందన్నారుభూ యాజమానుల ఓటరు జాబితా తయారీ సమయం నవంబర్ 6తేది నుండి 10వరకు కేటాయించా రన్నారు.. భూయాజమాన్య ఓటరు జాబితాలపై అభ్యంతరాల స్వీకరణకు సమయం నవంబర్ 11మరియు 12 గా నిర్దేశిం చారన్నారు భూయాజమా నుల ఓటరు జాబితాల అభ్యం తరాలపై నిర్ణయానికి నవంబర్ 13వ తేదీన నిర్ధారిం చారన్నారు.భూయాజమానులు తుది ఓటరు జాబితా ప్రకటన అదే రోజున ప్రాదేశిక నియోజక వర్గాలు మరియు నీటి యాజమాన్య సంఘాలు, డిస్టిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీల ఎన్నికల ప్రకటన నవంబర్ 20 తేదిన ప్రాదేశిక నియోజకవర్గాలు మరియు నీటి వినియోగదారుల సంఘాలు పోలింగ్ నవంబర్ 21 తేదీ నుంచి 23 వరకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ పోలింగ్ నవంబర్ 24 నుంచి 26 తేది వరకు నిర్దేశించారన్నారు.ప్రాజెక్టు కమిటీల పోలింగ్ నవంబర్ 27 నుంచి 29 గా నిర్దేశించారన్నారు.

# పవన్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చా!జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి.

**పార్టీ పెట్టిన 2014 నుండి నేటికీ సమస్యలపై రాజీలేని పోరాటం.**

**ప్రజలమస్యలుపై పాదయాత్ర ద్వారా పోరాటం.**

**నాటి మంత్రి వేణు, ఎమ్మెల్యే తోట తోనూ సమస్యలపై రాజీలేని పోరాటం.**

**ఇంచార్జి లేని సమయంలో ఆత్మీయ సమావేశం ద్వారా పార్టీ బలోపేతం.**

**అమలాపురం బహిరంగ సభలో శివకృష్ణ చూచన పాటించిన పవన్ కళ్యాణ్.**

**నాటి శీలగ్రామంలో డెంగ్యూ సమస్యపై పత్రికల ప్రభావంతో సిఎం స్పందన.**

**శివకృష్ణ.పనితీరును సమర్థిస్తూ నాడు పత్రికల్లో పలు కథనాలు.**

**యువత సమక్షంలో ఘనంగా జరిగిన తన పుట్టినరోజు వేడుకల్లో శివకృష్ణ.**



కాజులూరు మండల జనసేన పార్టీ యువత అధ్యక్షులు




ప్రజాభూమి, రామచంద్రపురం



తమ అధినేత పవన్ కళ్యాణ్ మంచి సంకల్పంతో జనసేన పార్టీ స్థాపించడం, అదే స్ఫూర్తితో తానూ రాజకీయాల్లోకి రావడం జరిగిందని జనసేన పార్టీ కాజులూరు మండల యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు కాజులూరు మండలం శీల గ్రామంలో ఆయన పుట్టినరోజు పురస్కరించుకుని గ్రామంలో ఆయన అభిమా నులు, యువత ఏర్పాటు చేసిన వేడుకల్లో శివకృష్ణ కేక్ కట్ చేసి ఒకరు కొకరు తినిపించుకుని వేడుకని ఘనంగా నిర్వహించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్బంగా శివకృష్ణ మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ వస్తే రాష్ట్ర రాజకీయ చరిత్రలో సిస్టం మారతాదనే సంకల్పంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు.అదే స్ఫూర్తితోనే ఆయన పార్టీ పెట్టిన మార్చి 2014 నుండి నేటివరకు ఏవిధమైన ప్రతిఫలం ఆశించకుండా పార్టీ అభివృద్ధికి,బలోపేతానికి, ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.పార్టీకి రామచంద్రపురంలో ఇన్చార్జి లేని సమయంలో జనబాట,జనతరంగం,అనే కార్యక్రమాల ద్వారా జనసైనికులతో పార్టీ పట్ల బాధ్యతగా పనిచేసి 2018 లో మండలకేంద్రమైన కాజులూరులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో జనసైనికులతో భారీ ఆత్మీయ సమావేశం ఎర్పాటుచేసి అందరి పరిచయాలతో పార్టీలో నాడు మరింత నూతన ఉత్తేజంతో పార్టీ బలోపేతానికి ఐక్యతగా పనిచేసామన్నారు.నాడు పొలిటికల్ సపోర్ట్ లేకపోయినా , పార్టీ పరంగా ఆర్థిక సపోర్ట్ లేకపోయినా,ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అధిగమించి సిస్టం మారతాదనే ఆలోచనతో అధినేత,పార్టీ మీద ఉన్న మమకారంతో ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేసామని చెప్పారు.నాడు శీల గ్రామాన్ని గజగజలాడించిన డెంగ్యూ సమస్యపై అదికారులు స్పందించకపోవడంతో తానే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో హుటాహుటిన అధికార యంత్రాంగం శీల గ్రామం తరలిరావడం, ఇక్కడ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు సకల వైద్యసేవలు అందిన విషయాన్ని తారాస్థాయిలో పత్రికల్లో ఘోషించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం నాడు స్పందించడం జరిగిందన్నారు.అయితే ఈవిషయంలో నాటి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు సైతం గ్రామానికి వచ్చి పరిస్థితి పై ఆరాతీయగా ఈస్థాయిలో హడావిడి సృష్టించానని అపోహ పడిన తనపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.అయితే తాను ఇక్కడ పరిణామాలు , గ్రామం నుండి తరలివెళ్లి ప్రవేట్ ఆసుపత్రిల్లో చికిత్స పోందుతున్న వారి వివరాలు, డెంగ్యూ వ్యాధి సోకినట్లు పరిక్షలు చేసి వేలాది రూపాయలు బిల్లులు వసూలు చేసిన అన్ని ఆధారాలచూపించి, ఎమ్మెల్యేకు వివరంగా చెప్పడంతో ఆయన సైతం స్పందిస్తూ అదికారులపై ఆగ్రహం వ్యక్తం చెందిన సంఘటనతో అధికారపార్టీ నేతలే నాడు శివకృష్ణ నుంచి సమర్థించారు. దీంతో పత్రికలల్లో రావడం పెద్ద సంచలనం సృష్టించింది.పార్టీ పట్ల నిబద్ధతతో ప్రజాసమస్యలపై స్పందనలో బాగంగా రైతులకు గిట్టుబాటు ధర,సాగునీరు,త్రాగునీటి కోసం గొల్లపాలెంలో జనసైనికు లతో పాదయాత్ర ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయడం తో అధికారపార్టీనేతలే నాడు సమర్దించన సంఘటన చోటుచేసుకోవడంతో జనసైనికునిగా గర్వకారణంగా ఉందన్నారు.గత ప్రభుత్వం జగనన్న లేఔట్లు వేసి ప్రజలకు అనువుకాని చోట్ల ఇచ్చిన లేఔట్లు ,పట్టాలిచ్చి పోజీషన్ ఇవ్వలేదని , రహదారి సౌకర్యాలు లేవనిని తదితర విషయాలు నాడు అమలాపురంలో జరిగిన బహిరంగసభలో శివకృష్ణ డైరెక్టుగా పవన్కళ్యాణ్ కు వివరించిన సూచనతో పరిగణనలోకి తీసుకుని అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న లేఔట్లు లో జనసేన నేతలు పర్యటించి సౌకర్యాలు లేమిపై ఏకరువు పెట్టారు.కాగా నేతలు మారుతున్నాపేదరినిర్మూలన మాత్రం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారంలో ఉన్న శ్రద్ధ వాటిని క్రింది స్థాయిలో నిరుపేదలకు అందించడం లేదని, దీంతో విఫలమౌతున్నారని శివకృష్ణ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు . కాని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిర్దేశించిన నిరుపేదలకు చేరాలంటే సర్పంచ్ , వార్డు సభ్యులు లోనై ఆధారపడకుండా నేరుగా ప్రజలతో ఎన్నుకున్న ఎమ్మెల్యే స్థాయి నేత రంగలోకి దిగి గ్రామ సభలు ద్వారా ప్రజల గోడు విని వారి అభ్యర్థనలను పరిగణంలోకి తీసుకుని సంబంధించిన అధికారులుతో అర్హతగల లబ్దిదారులను ఎంపికచేసిన నాడు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొవచ్చునని శివకృష్ణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామంలో సుమారు 25 సంవత్సరాలుగా గాందీ జయంతి వేడుకలు నిరాటంకంగా జరపడం,సంక్రాంతికి రంగవల్లి పోటీలు, తదితర కార్యక్రమాల్లో శివకృష్ణ చురుకైన పాత్ర పోషించిన గ్రామంలో అందరి మన్ననలు పొందుతున్నారు.ఎదిఏమైనా పార్టీ కోసం తనవంతు కృషి చేస్తూ ఎపదవి ఆశించని శివకృష్ణ నుంచి స్థానిక ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తోపాటు అధినేత పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో శివకృష్ణ సేవలకు ఏవిధమైన గుర్తింపు ఇస్తుందో వేచి చూడాల్సిందే.

# రాయితీ సెనగ విత్తనాలు పంపిణీ

## తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి



ప్రజాభూమి ముద్దనూరు మండల పరిధిలోని నల్లబల్లె( గ్రామంలో) పంచాయతీలో అగ్రికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు రాయితీశనగ విత్తనాలు పంపిణీ చేశారు. 25% సబ్సిడీతో చేసిన శనగ విత్తనాలను తప్పనిసరిగా విత్తని శుద్ధి చేసుకోవాలని అగ్రికల్చర్ అధికారి వెంకటకృష్ణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే పొలంలో జియో టాక్ ద్వారా విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు తన పొలంలో విత్తనాలను వేసినట్టు మొలచినమొలకల ద్వారా నిర్ధారణ కావలసి ఉందని ఆయన తెలిపారు. అయితే వ్యవసాయ అధికారులు ఎక్కువగామందుల ద్వారా పండే పంటలను ప్రోత్సహిస్తున్నారా లేక ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారా? అనే విషయాన్ని అర్థం కాక రైతులు అయోమయం పరిస్థితిలో ఉన్నారు.

# గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం ప్రస్తుత... ప్రభుత్వంలో అభివృద్ధికి రెక్కలు

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


ప్రజాభూమి,మడకశిర



రొళ్ల మండలం మళ్ళిన మడుగు, హెచ్ టి. హళ్లి గ్రామంలో మంగళవారం స్థానిక అధికారులు నాయకుల ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రూ85 లక్షలతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణనికి భూమి పూజ చేసి ప్రారంభించారు అనంతరం గ్రామంలో నెలకొన్న తాగునిటీ సమస్యను ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తాగునిటీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని ప్రస్తుతం ప్రస్తుతం ఇప్పుడు తమ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల' పేరుతో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు గురుమూర్తి స్వామి, రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, మండల కార్యదర్శి ఈరన్న, మడుస్తురా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు భరత్, వెంకటేష్, రామకృష్ణ, ఎంపీడీవో ప్రసాద్,ఉపాధి హామీ సిబ్బంది,కార్యదర్శులు, క్లస్టర్ ఇంఛార్జి లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, అన్ని అనుబంధ జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పారుతున్న వాగులు, వంకలు - రైతు కళ్ళల్లో ఆనందం

ప్రజాభూమి పులివెందుల



గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు యర్ర బల్లె చెరువుకు వచ్చే వంక సోమవారం పారుతుండ డం తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వంక వద్దకు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వారం నుండి వర్షాలు పడుతుండడంతో అనంతపురం జిల్లా, కదిరి తదితర ప్రాంతంలో ఎక్కువ వర్షాలు కురవ డంతో బత్రేపల్లి తదితర ప్రాంతాలలో వర్షాలు కూడా ఎక్కువ పడడంతో చెరువులు నుండి పారడంతో యర్రబల్లె చెరువుకు వర్షపు నీరు రావడం జరుగుతుందన్నారు. ఈ వంక పారడం వలన ఒక ఇరువైపులా ఉన్న తోటలలోని బోర్లకు నీరు సమృద్ధిగా పెరుగుతుందన్నారు. యర్రబల్లె చెరువుకు వర్షపు నీరు చేరితే చుట్టుపక్కల గ్రామా లకు కరువు ఉండదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడక బోర్లలోకి మోటర్ పైపులు దించుకోవాల్సిన పరిస్థితి నెల కొన్న సమయంలో ఈ వంక చెరువుకు నీళ్లు రావడంతో బోర్లలో మోటర్ పైపులు దించాల్సిన అవసరం లేకుండా పోయిందని రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు, తాగునీరు తో ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎర్రబెల్లి చెరువుకు నీళ్లు రావడం చాలా ఆనందంగా ఉందని రైతన్నలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో పల్లె నిద్ర.

ప్రజాభూమి, పుట్లూరు



సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని అరకటవేముల, సురేపల్లి గ్రామ శాఖ సమావేశం నిర్వహించడం జరిగినది ఆ శాఖ కార్యదర్శుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం, నారాయణ స్వామి , మండల కార్యదర్శి డి, పెద్దయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం, నారాయణ స్వామి మాట్లాడుతూ! . రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు సూపర్ సిక్స్ అని చెప్పి వృద్ధులకు పించన్ 1000/- పెంచినది తప్ప మిగతా హామీలు నెరవేర్చలేకపోతున్నారని, స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పేరుతో ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్న అందరికీ 15000/- రూ" ఇస్తాంఅనిచెప్పి ఇప్పటికీ 5 నెలలు గడుస్తున్నా తల్లుల అకౌంలో డబ్బులు వేయలేదు. అలాగే రైతులు పండ్ల తోటలు,చామంతి పూల తోటలను ఎకరానికి 80,000/- రూపాయలు పైనే పెట్టుబడి పెట్టి అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్నారు. వరుసగా వర్షాల వలన పంటలు దెబ్బ తీస్తున్నాయి కావున ముఖ్యమంత్రి చెప్పిన రైతు భరోసా 20,000/- రూ"లువెంటనే రైతు బ్యాంకు అకౌంట్లో జమ చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు మహిళలకు వెంటనే అందించాలి. ఇలా చెప్పిన వాగ్దానాలు వెంటనే అమలు చేయకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు అని ఆయన అన్నారు . కార్యక్రమంలో భాగంగా అరకటవేముల గ్రామంలో నిద్రిస్తున్న సిపిఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి ఓబులపతి, లలితమ్మ, నాగేశ్వరమ్మ, బలరాముడు బలకొండయ్య, రామంజి, నాగేంద్ర, శేఖర్, సుబ్బన్న, కుళ్లాయప్ప, రాజు, అదేన్న , నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# 'నగర సమస్యలపై దృష్టి పెట్టండి"

## పాలకుల పాపాలకు ప్రజలు బలవుతున్నారు

## సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలి

## రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు విజ్ఞప్తి

ప్రజాభూమి, అనంతపురము



కలెక్టర్ జిల్లా కేంద్రంలోనే ప్రజలు అనేక కష్టాలు పడుతుంటే.. ఇక మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజల పరిస్థితి ఎలావుంటుందో మీరే అర్థం చేసుకోండి అని రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు అన్నారు. అనంతపురము నగరంలో ట్రాఫిక్ సమస్యలతో వాహన దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,
మరొక వైపు నగరంలో రహదారి విస్తరణ కోసం నూతన రహదారుల నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసాం అని పాలకులు గొప్పగా చెప్పు కొంటున్నారని,
మరి అంతఅభివృద్ధి జరిగి ఉంటే నగరంలో ట్రాఫిక్ సమస్య ఎందుకు పరిష్కారం కాలేదు అని ఆయన ప్రశ్నించారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "ముఖ్యంగా పాదచారులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిఇన్ని కావు. ముక్యంగా స్కూల్ కాలేజ్, విద్యార్థులు,మహిళలు, గ్రామాల నుంచి నగరంలో వివిధ పనుల కోసం వచ్చిన వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఎందుకంటే రహదారులలో నడవలేక ట్రాఫిక్ లో ఇరుక్కుని అనేకమంది ప్రమాదంలో పడుతున్న పట్టించుకొనే నాథులు లేరు, ఏ రహదారి లోను ఫుట్ పాత్ ఏర్పాటు చేయలేదు. ఇలాంటి పరిస్థితిలో పాదచారులు ఎక్కడ నడవాలి. మీరే స్వయంగా గమనించగలరు అని విజ్ఞప్తి చేశారు. ఇది నగరంలో అన్ని ప్రధాన కూడళ్ళలో ఈ సమస్య ఉందని పేర్కొన్నారు. ఇక నగర శివారు ప్రాంతల్లో కాలువలు, చెరువు మునగ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడం వలన వర్షం కురిసిన ప్రతిసారి అక్కడ నివాసం ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక నగరంలో డ్రైనేజి వ్యవస్థ సరిగా లేదని, నగర ప్రజలకు తాగునీరు కూడా న్యాణ్యత లేక నకిలీ నీటి శుద్ధి ప్లాంట్ల వారు అమ్మే నీటిని కొని వాటిని తాగి రోగాలు తెచ్చుకొంటున్నారని, ఇలా అనేక సమస్యలు నగరంలో రాజ్యమేలు తున్నాయని, మీరు వీటి మీద దృష్టి పెట్టి వాటిని పరిష్కారించాలని,రాజ్యాంగ పరిరక్షణ సమితి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. మీ ద్వారానే ప్రజలకూ రక్షణ కావాలని విజ్ఞప్తి చేస్తూ, నగరంలో నాయకులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాకుండా, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, వారి ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# ఎమ్యూనిటీ కార్యదర్శులపై మున్సిపల్ కమిషనర్ ఆగ్రహం

## - నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి మెమోల జారీకి ఆదేశాలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పురపాలక సంఘ వ్యాప్తంగా రెండు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలలో నీళ్లు నిలిచిపోయాయి. మంగళవారం పట్టణ వాసులు, ఆయా వార్డు కౌన్సిలర్లు సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ద్విచక్ర వాహనంలో లోతట్టు ప్రాంతాలు అన్నింటినీ పరిశీలన చేశారు. ఎక్కడ ఆయా సచివాలయాలకు సంబంధించిన ఎమ్యూనిటీ కార్యదర్శులు కనీస చర్యలు సైతం చేపట్టకపోవడాన్ని గమనించారు. దీంతో తన ఛాంబర్ లో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశ్వనాథ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీయర్లు బాలసుబ్రమణ్యం, మోహన్, వాణి, ఏ ఈ లతో కలిసి కమిషనర్ సంగం శ్రీనివాసులు ఎమ్యూనిటీ కార్యదర్శులకు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల వారీగా సమీక్షలు నిర్వహించి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు ఎమ్యూనిటీ కార్యదర్శులకు మెమోలు జారీ చేయాలని ఆయా విభాగాల డీఈలకు సూచించారు. అదే విధంగా వర్షాలు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు అందరూ తమ పరిధిలోని సచివాలయాల్లో నిత్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయాల నోడల్ అధికారులకు సూచించారు.

# కలసికట్టుగా బిజెపి అభివృద్ధికి కృషి చేద్దాం

ప్రజా భూమి, లేపాక్షి:



హిందూపురం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కలసికట్టుగా పని చేద్దామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెంట్రల్ సీడ్స్ బోర్డ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల బిజెపిలో చేరిన లేపాక్షి మండలానికి చెందిన ఆదిమూర్తితో బిజెపి నాయకులు కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి ఆదిమూర్తికి బిజెపి కండువాను వేసి అభినందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీస్థితిగతులపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని ఇంటింటా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో కంటే భారతీయ జనతా పార్టీ మెరుగైందన్నారు. అయితే పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈడిగ ఆదిమూర్తి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి తాను నిరంతరం మీ వెంట ఉండి కృషి చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమర దేవేంద్ర, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి నాగభూషణ, తదితరులు ఉన్నారు.

# సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టిద్దాం

## -వ్యక్తిత్వం లేని వారికి సభ్యత్వం వద్దే వద్దు

## - టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప

ప్రజాభూమి,హిందూపురం టౌన్



తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా వ్యవహరించి రికార్డు సృష్టిద్దామని ఆ పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం సభ్యత నమోదు పై శిక్షణా తరగతులు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలుత టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, హిందూపురం అంటేనే తెలుగుదేశం పార్టీ అని, అలాంటి నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో సభ్యత్వ నమోదు చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. పార్టీ క్రియాశీలక సభ్యులు, సానుభూతిపరులు తప్పనిసరిగా సభ్యత్వాలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి వార్డు, గ్రామంలో క్రియాశీలక పార్టీ నాయకులు మంచి వ్యక్తులను గుర్తించి సభ్యత్వాలను అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి తోడు సభ్యత్వ నమోదులో క్రియాశీలక నాయకులు ఆచితూచి వ్యవహరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిత్వం లేని వారికి పార్టీ సభ్యత్వం ఇవ్వరాదన్నారు. అలాంటి వ్యక్తులకు సభ్యత్వం ఇవ్వడం వల్ల ఆ ప్రభావం పార్టీపై పడే అవకాశం ఉందన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదును పండుగ వాతావరణంలో ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలోని హిందూపురం నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అంజనప్ప కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షుడు డిఈ రమేష్ కుమార్, నాయకులు అశ్వర్థరెడ్డి,భాస్కర్, ప్రెస్ వెంకటేష్, రాజశేఖర్, రామాంజి నమ్మ, పరిమళ, శివకుమార్, వెంకటరమణ, కింగ్స్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమంలో అగ్రగామి ఎస్ఎఫ్ఐ

## -సభ్యత్వం తీసుకుని ఉద్యమంలో భాగస్వాములు కావాలి

## -సభ్యత్వ నమోదులో జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తూ విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అగ్రగామిగా నిలిచిందని జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నారాయణ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యారంగ వ్యతిరేఖ విధానా లకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటాలను చేస్తున్న ఘనత ఎస్ఎఫ్ ఐకే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సమస్యలపై పోరాటాలను చేశామన్నారు. దీంతో పాటు విద్యను ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమవుతున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. అందుకోసమే ప్రతి విద్యార్థి ఎస్ఎఫ్ ఐలో సభ్యత్వం తీసుకుని విద్యార్థి ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, నందీష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మట్కా నిర్వాహకులు అరెస్టు

ప్రజాభూమి, తాడిపత్రి

పట్టణములో మట్కా నిర్వాహకులపై పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ సాయి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో గంజాయి విక్రయాలు, మట్కా నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినామని తెలిపారు. అందులో భాగంగా తాడిపత్రిలోని గాంధీకట్ట, శివాలయం శివాలయం టెంపుల్, మట్కా బిటర్ల పై దాడులు నిర్వహించి 14 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు లక్షల పంతొమ్మిది వేల రూపాయల నగదును సీజ్ చేశామని తెలిపారు. వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.



# జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ రుసుము చెల్లించిన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాబి

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం మండలం ప్రెస్ క్లబ్ సభ్యులకు (జర్నలిస్టులకు) జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) పోస్ట్ ఆఫీస్ నందు లభించే యాక్సిడెంటల్ అండ్ ఎక్స్ ప్రెస్ హెల్త్ ఇన్సూరెన్స్(నివా) కు రుసుము చెల్లించి జర్నలిస్టుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు. సుమారు 22 మంది జర్నలిస్టులకు బాబి ఇన్సూరెన్స్ రుసుము చెల్లించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ నిత్యం ఎంతో ఒత్తిడి జీవితం అనుభవించి ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, ప్రజా సమస్యలను పాలకుల తప్పులను ఎత్తి చూపి సమాజ అభ్యుదయానికి జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. జర్నలిస్టులకు తన వంతుగా వారి కుటుంబాలకు మేలు చేకూరేలా ఇన్సూరెన్స్ అందించేందుకు నిర్ణయం తీసుకున్నానని బాబి తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న బాబి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వద్ద మంచి గుర్తింపు పొందారు. బాబి పార్టీని బలోపేతం చేయడంతోపాటు, పలు సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు సంపాదించుకున్నారు. జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ కల్పించిన బాబి కి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

## టపాసుల దుకాణదారులు లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

### పాకాల అగ్నిమాపక అధికారి బి.గుణశేఖర్ రెడ్డి..

ప్రజా భూమి, చంద్రగిరి:



తిరుపతిజిల్లా , చంద్రగిరి నియోజకవర్గంపరిధిలోని, పాకాల మండలంలో టపాసుల దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోని దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని పాకాల అగ్నిమాపక అధికారి బి.గుణశేఖర్ రెడ్డి మంగళవారంతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ తీసుకోకుండా టపాసులు అమ్మిన,షాపులు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా టపాసు దుకాణాలు పెట్టాలంటే ప్రతి ఒక్కరూ ముందస్తుగా లైసెన్స్ తీసుకొని నిర్వహించాలని తెలిపారు.

## భీష్మయ్య నాయుడు మృతికి చెవిరెడ్డి నివాళి..!

ప్రజా భూమి, చంద్రగిరి:



రిటైర్డ్ టీటీడీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ భీష్మయ్యనాయుడు అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మంగళవారం మృతుని స్వగ్రామం చంద్రగిరి మండలం శేషాపురంకు చేరుకుని భీష్మయ్యనాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అదే సమయంలో గ్రామానికి చేరుకున్న సినీనటుడు రఘుబాబు చెవిరెడ్డితో కలసి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం భీష్మయ్య నాయుడుతో తమకున్న అనుబంధాలను వారిరువురు గుర్తు చేసుకున్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో వుండాలని ఓదార్చారు. ఆ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## టీటీడీ రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ బొబ్బా భీష్మయ్య నాయుడు ఆకస్మికమృతి...

### - పూలమాలవేసి నివాళులర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజా భూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం, నారావారిపల్లి రోడ్డు, శేషాపురంకు చెందిన టీటీడీ రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ బొబ్బా భీష్మయ్య నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి మండల నాయకులతో కలిసి భీష్మయ్య నాయుడు స్వగృహానికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

## గుమ్మాలదొడ్డి అస్సాగో ఫ్యాక్టరీ ని విజిట్ చేసిన తుమ్మలపల్లి రమేష్

ప్రజాభూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామంలో ఉన్నటువంటి అసాగో ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యం కారణం గా బాధిత గ్రామాలు చేస్తున్న ఆందోళనకు స్పందించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈరోజు గుమ్మల దొడ్డిలో ఉన్న అసాగో ఫ్యాక్టరీని పరిశీలించి యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మీడియాతో మాట్లాడుతూ అస్సాగో ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా గత కొన్ని రోజుల నుంచి చుట్టుపక్కల ఐదు గ్రామాలు చేస్తున్న పోరాటాలు నా దృష్టికి వచ్చాయని అందుకే ఈరోజు ఫ్యాక్టరీని సందర్శించి యాజమాన్యంతో చర్చించానని, ఫ్యాక్టరీ నుంచి వచ్చే కాలుష్యం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు లోనవుతున్నారని, వెంటనే యాజమాన్యం వీటి మీద స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు,యాజమాన్యం వారు పది రోజుల టైం అడిగారని కానీ అక్కడ ఉన్న పరిస్థితులు దృష్ట్యాలు ఈ యొక్క సమస్యను వెంటనే పరిష్కారమయ్యే విధంగా ఫ్యాక్టరీలో కాలుష్యాన్ని తగ్గించే యంత్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు, అలాగే ఈ పది రోజులలో ఈ ఐదు గ్రామాలలో ఉన్నటువంటి ప్రజల బాగోగులు చూసుకునే బాధ్యత కంపెనీ యాజమాన్యం ది అని, ప్రజలకు ఏమైనా జరిగితే యాజమాన్యం సంపూర్ణ బాధ్యత వహించాలని తెలియచేసారు , అలాగే కంపెనీ వారు మెడికల్ చెకప్ లు , మెడికల్ క్యాంపులు ఈ ఐదు గ్రామాలలో ఏర్పాటు చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ సమస్య పరిష్కారం అవ్వకపోతే ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు పవన్ కళ్యాణ్ గారు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## విజయవాడ వరద బాధితులు కోసం జోలి పట్టిన గోకవరం కూటమి నాయకులు

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు 88 వేల రూపాయలు చెక్కును అందించారు.

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జై దుర్గ భవాని పాసింజర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్, గోకవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గవిని దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు అన్ని పార్టీ నాయకులుఅన్ని కార్మిక సంఘాల వారుఅందరూ కలిసి జోలి పట్టి వసూలు చేసిన 88000 వేల రూపాయలు వరద బాధితుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కి జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూకి చెక్కునుఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు శ్రీకంబాల శ్రీనివాసరావు 20000 రూపాయలు ఇచ్చారు అని జై దుర్గ భవాని పాసింజర్ ఆటో యూనియన్ వారు 10.000వేల రూపాయలు అందించారని గ్రామంలో జోలి పట్టిమొత్తం 88 వేల రూపాయలు వసూళ్లు ద్వారా లభించిందని అన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ వరద బాధితులకు చేసిన సహాయం, సేవా కార్యక్రమాలు చూసి మేము కూడా భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని పార్టీల నాయకులకు ఆటో యూనియన్ సభ్యులకు, టాటా ఏసీ ఆటో యూనియన్ వారికి, కార్మిక సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. వీరందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభినందించారు. ఈ కార్యక్రమంలో దాసరి తమన్నాదొర గుబ్బలమ్మ గుడి కమిటీ చైర్మన్ఆచంట రాజు, గుడి కమిటీ వైస్ చైర్మన్గండేటి సన్యాసిరావు చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, పసుమర్తి మరిడి రాజు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, బస్వా చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో పార్టీలకతీతంగా రైతులందరికీ న్యాయం చేయాలి...

### ముంగిలపట్టు,కాశి పెంట్ల, పనపాకం రైతులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి...

### రైతుల సమస్యలను జెసి దృష్టికి తీసుకు వచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని ..

ప్రజా భూమి,చంద్రగిరి:



పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు,ఇండ్లు కోల్పోయిన రైతులందరికీ పార్టీలకతీతంగా న్యాయం చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరికి విన్నవించారు. 1956 జాతీయ రహదారుల చట్టం 3 జి (4) గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం కుక్కల పల్లి నుంచి మల్లవరం వరకు 140 జాతీయ రహదారిలో చెక్ డ్యాంలు, కాలువల నిర్మాణం కోసం అవసరమగు భూసేకరణ విషయమై రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని పలుదఫాలు కోరిన మేరకు చిత్తూరు జెసి మంగళవారం చంద్రగిరి తాశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు సంబంధించి భూ వివరాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భూములు కోల్పోయిన రైతులకు సరియైన న్యాయం జరగకపోవడంతో పలువురు పరిహారాన్ని తీసుకోకుండా కోర్టును ఆశ్రయించారని చెప్పారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనపాకం వద్ద ఫ్లై ఓవర్ సమీపంలో 80 మంది రైతులకు మూడు సెంట్ల ఇంటి స్థలాలను మంజూరు చేయవలసి ఉన్న వారికి న్యాయం జరగలేదని తెలిపారు. రైతుల సమస్యలను ఉదారంగ పరిశీలించి తగిన న్యాయం చేయాలని,రంగంపేట సమీపంలోని ఫ్లై ఓవర్ ను అదేవిధంగా పనపాకం సమీపంలోని ఫ్లైఓవర్ ను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవలసిందిగా ఎమ్మెల్యే నాని కోరారు. జాతీయ రహదారికి ఇరువైపులా రైతులకు ఎక్కువ భూములు లేకపోవడంతో వారికి పాత రిజిస్ట్రేషన్ ధరలను అనుసరించి కాక ప్రస్తుత ధరలను అనుసరించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే నాని జెసికి తెలిపారు. చిన్న సన్నకారు రైతులు జాతీయ రహదారి విస్తరణ పనుల వలన భూములు ఇండ్లు కోల్పోయారని వారికి సక్రమంగా న్యాయం చేయాల్సిన అవసరం ఉందని సమస్యను జెసి దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి తాశీల్దారు రాం సుబ్బయ్య, జాతీయ రహదారి అధికారులు, భూములు కోల్పోయిన రైతులు స్థానిక వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన ఉన్నత విలువలకు కట్టుబడిన వ్యక్తి ఎస్.ఆర్.శంకరన్

### జిల్లా కలెక్టర్ షగిలి షాన్ మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



దేశ చరిత్రలోనే ఐ ఏ ఎస్ లో ఆదర్శవంతమైన ఉన్నత విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తి ఎస్.ఆర్. శంకరన్ అని కాకినాడ జిల్లా కలెక్టర్ షగిలి షాన్ మోహన్ తెలిపారు. మంగళవారము ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సామాజిక హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా చైర్మన్ తాటిపాక మధు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ శంకరన్ 90 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ముందుగా జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతో పాటు అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా డి ఆర్ ఓ డి తిప్పే నాయక్, ఆర్ డి ఓ ఎస్ మల్లిబాబు, రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమం కోసం ఆయన కృషి ఎంతో చేసారని ఆయన అన్నారు. వారి ఆదర్శం ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు ఆర్డీఓ ఎస్. మల్లిబాబు మాట్లాడుతూ జీవితాంతం ప్రజలకు నిబద్ధులై ఉండే అరుదైన అధికారుల్లో ఎస్ ఆర్ శంకరన్ ప్రథమ స్థానంలో ఉంటారని ఆయన పుస్తకాలు చదివి పెరగామని ఆయన అన్నారు రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ ఆయన బతికినంత కాలం దళిత గిరిజన ఆదివాసీ అట్టాడకు వర్గాల కోసం ప్రత్యేకంగా పనిచేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయేలా ఉన్నారని అన్నారు. దళిత వేత్త రామేశ్వరావు మాట్లాడుతూ అంటారనితనం రూపుమాపడానికి ఆయన కృషి ఎంతో ఉందని అన్నారు పేదవరాలకు ఇళ్ల స్థలాలు , భూములు పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు .సామాజిక హక్కుల వేదిక చైర్మన్ తాటిపాక మధు మాట్లాడుతూ బడుగుల ఆత్మ గౌరవ కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు పదవి విరమణ అనంతరం పౌర సమాజం కోసం అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుడు ఎస్ ఆర్ శంకరన్ అని ఆయన కొనియాడారు అయిన విలువలను అందరూ పాటించాలని ఆయన సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు, ఎస్ ఎఫ్ ఐ రాజా, చింతపల్లి సుబ్బారావు, పప్పు ఆదినారాయణ ,ఎన్ జి ఓ రాష్ట్ర నాయకులు జనార్దన్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగులు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్య ప్రభను మర్యాదపూర్వకంగా కలిసిన శంఖవరం ప్రెస్ క్లబ్ సభ్యులు.

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మంగళవారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు కేలంగి హరినాథ్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సత్య ప్రభ శంఖవరం ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షుడు కేలంగి హరినాథ్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే సత్య ప్రభకు హరినాథ్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి నేటి వరకు శంఖవరం మండలం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని, మీ హయాంలో జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి, ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు. అనంతరం శంఖవరం మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులను బద్ది రామారావు, పర్వత సురేష్, వెన్నా శివ, మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి), గాబు సుభాష్, తలపంటి బుజ్జి, బచ్చల గంగ, ఓలేటి లక్ష్మీనారాయణ, బద్ది రమణ, కంచిబోయిన శ్రీను, కూటమి నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## ముందస్తు ప్రణాళికలతో స్థానిక సంగ్రామానికి సన్నద్ధం కావాలి : నేతలకు యనమల పిలుపు

ప్రజా భూమి తుని



చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్ళి ప్రజా మద్దతు పొందాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు శ్రేణులకు పిలుపునిచ్చారు.తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ముఖ్యఅతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రానున్న శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థివిజయానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు.వెనువెంట రానున్న సహకార సంఘాలు,నీటిసంఘాల ఎన్నికల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు.ఇప్పటి నుంచే గట్టి ప్రణాళికలు రచయించుకుంటే పంచాయితీ,పరిషత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం వన్ సైడ్ అవుతుందన్నారు.ఇక అభివృద్ధి,ఉపాధి తదితర అంశాలను ప్రస్తావించిన యనమల అభివృద్ధి పనులకు నిధులు దండిగా మంజూరు చేస్తానని, పార్టీని నమ్ముకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.ఇప్పటికే200 మందికి ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని,వికాస సంస్థ ద్వారా జాబ్ మేళా ఏర్పాటు చేసి మరికొంతమంది ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. సమావేశంలో టీడీపీ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ గాడి రాజు బాబు, చొక్కా అప్పారావు, అప్పన రమేష్, అంకంరెడ్డి రమేష్, ,పెంటకోట భాస్కరసత్యనారాయణ , దంతులూరి చిరంజీవి రాజు,కొయ్యా కేశవ్, కొయ్యా సూరిబాబు,మల్ల గణేష్,వెలగా వెంకట కృష్ణారావు,కొయ్యా సూరిబాబు, చిటికెల శ్రీనివాసరావు దూలం మురళి, బంటుపల్లి అన్వేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, పెన్మత్స నాగేశ్వర్రావు,పోతల సూరిబాబు , షేక్ నవాబ్ జానీ తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలోవాసవి మాత పురాణ ప్రవచనాలు

### బెంగళూరు వాస్తవ్యులు పురాణ ప్రవాచన బ్రహ్మశ్రీ వేమ సుబ్రహ్మణ్యం గుప్త ప్రవచనాలు

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆధ్వర్యంలో బెంగళూరు వాస్తవ్యులు పురాణ ప్రవచన బ్రహ్మశ్రీ వేమా సుబ్రహ్మణ్యం గుప్తా నిర్వహించిన శ్రీ వాసవి మాత పురాణ ప్రవచనాలు ముందుగా వాసవి మాత విగ్రహానికి కొత్త కొండబాబు ఆధ్వర్యంలో పూలమాలతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచనాలను ప్రారంభించారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన మన కులదేవత వెలవెల్సు అయినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర వివరించడానికి బెంగళూరు నుంచి వేమా సుబ్రహ్మణ్యం గుప్తా విచ్చేసారని మూడు రోజులపాటు మన కళ్యాణ మండపంలో విడిది చేసి ప్రవచనంతో పాటు జ్యోతిష్యం కూడా చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు బోండా వీరసత్య, వి నాగసత్య, బి నూకబాబు, ఆర్యవైశ్య సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కొమురం భీమ్ జయంతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో కొమురం భీమ్ 124 వ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో కొమురం భీమ్ చిత్రపటానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం అసఫ్ జాహి నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు కొమురం భీమ్ అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో ఉండేటటువంటి భూములను నాన్ ట్రైబల్స్ కొనకుండా పీసా చట్టం ఏర్పాటు చేయబడిందన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అమరుడు కొమురం భీమ్ అనీ, పోరాట పటిమను గురించి సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో ప్రజలకు అందని ఆధార్ సేవలు

## - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆధార్ సేవలు అందడం లేదని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం వేంపల్లి ఎంపీడీవో కుళాయమ్మకు బీజేపీ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి అని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంతకాలం నుండి ఆధార్ సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఆధార్ లో మార్పులు, చేర్పుల కొరకు పులివెందుల, కడప ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తోందని తెలిపారు. గతంలో రెండు ఆధార్ సెంటర్లు ఉండేవని తెలిపారు. ఒక సచివాలయంలో కెమెరాలు పని చేయడం లేదని మరమ్మత్తులకు పంపామని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఆధార్ లో అన్ని వివరాలు సక్రమంగా ఉంటేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కావున అధికారులు స్పందించి ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని ఎంపీడీఓ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, సురేష్ , శోక్కం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య

ప్రజాభూమి పులివెందుల టౌన్



లింగాల లో ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. సి.హెచ్. ఓ. శివరాం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని శివరాం అన్నారు. ఈ కార్యకమములో పి.హెచ్. ఎన్. కుసుమ కుమారి సూపర్ వైజార్. హషియా బేగం. , ఆశా కార్యకర్తలు శివ నారాయణమ్మ, చంద్రకళ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఖాసీం వల్లికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం ప్రదానం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లికి సోమవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ నందు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, కన్నడ నటి పంకజల చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం అందజేశారు. ఈ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం అర్పిత సాహిత్య, సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గణగళ్ల విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. విద్య, సామాజిక రంగాలలో ఖాసిం వల్లి చేస్తున్న కృషికి ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. విద్యార్థులను సెలవు దినాలలో గ్రంథాలయాలకు రప్పించి వారిలో పుస్తక పఠనాభిలాషను పెంపొందిస్తున్నందుకు గత ఏడాది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉషారాణి, కార్యదర్శి అమీరుద్దీన్, డీఈవో రాఘవరెడ్డిల చేతుల మీదుగా ఘన సన్మానం పొందారు. ఈ సందర్భంగా ఖాసిం వల్లి మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఖాసిం వల్లికి జాతీయ అవార్డు ప్రదానం చేయడంపై జెవివి నాయకులు దేవదత్తం, ఇన్నయ్య, అఫ్రిది, దాదా పీర్, గఫార్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించండి

## - ట్రిపుల్ ఐటీ చాన్సలర్ కె. విజయ్ కుమార్


ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జియుకేటి ట్రిపుల్ ఐటీ చాన్సలర్ కె. విజయ్ కుమార్ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ని మంగళవారం సందర్శించారు. ఇడుపుల పాయ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి పి. రవి కుమార్ లతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం ట్రిపుల్ ఐటీ లో ఉన్న మెస్ లను పరిశీలించారు. అక్కడి ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెస్ మేనేజ్ మెంట్ వారితో మాట్లాడి వారికి వివిధ సూచనలు చేశారు. ఆహార నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. మెస్ లలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించని ఎడల చర్యలు తీసుకుంటామని చాన్సలర్ కె. విజయ్ కుమార్ తెలిపారు.

# ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన కొమ్మలపాటి బెన్ను

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కడప జిల్లా కలసపాడు మండలంమార్కాపురం గ్రామానికి చెందిన కొమ్మలపాటి సత్య ప్రకాష్, జాస్లీన్ విజయ గార్ల కుమారుడు కొమ్మలపాటి బెన్ను ఎంబిబిఎస్ లో చిటు సాధించారు. ఈ సందర్భంగా బెన్ను మాట్లాడుతూ డాక్టర్ కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించి శభాస్ అనిపించుకున్నారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల తిరుపతి నందు ఎంబీబీఎస్ సీటును సాధించారు. విద్యార్థి బెన్ను సైనికపాఠశాల కలికిరి నందు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. సైనిక్ పాఠశాలలో పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాలలో పాఠశాలలో ద్వితీయ స్థానము, ఇంటర్మీడియట్ లో ద్వితీయ స్థానం పొందినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ కళాశాలలో స్కూల్ కెప్టెన్ గా కూడా ఎన్నికైనట్లు తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థికి ఎంబీబీఎస్ సీటురావడం వల్ల మార్కాపురం గ్రామములో తల్లిదండ్రులు, బంధుమిత్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# కుంగుతున్న వ్యవసాయ భూములు

## యురేనియం తవ్వకాలే కారణమా?
## అధికారులుభూములను పరీక్షించాలి-ఆందోళనలో అన్నదాతలు







ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాలలో సుడి గుండాలు ఏర్పడు తుండడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సుడిగుండాలకు కారణం యురేని యం తవ్వకాలే కారణమై ఉంటాయని రైతన్నలు అంటున్నారు. నల్లగొండ వారి పల్లె గ్రామంలో రైతు చంద్రమౌళి కుమారుడు తన పొలంలో సోమవారం గడ్డి మందు పిచికారి చేస్తుండగా ఉన్నట్లుండి అమాంతంగా సుడిగుండం ఏర్పడి భూమి కుంగిపో వడంతో ఆ సుడిగుండంలో మందు పిచికారి చేస్తున్న రైతు పడిపోయాడు. అక్కడే ఉన్న రైతులు పరుగున వెళ్లి అతని సుడిగుండంలో నుండి పైకి లాగడంతో ప్రమాదం తప్పినట్లు అయింది. గతంలో కూడా చంద్రమౌళి తోటలో సుడిగుండం ఏర్పడి పెద్ద గొయ్యిపడింది. అదే గ్రామానికి చెందిన మేకల ఈశ్వర్, రమణ అనే రైతు తోటలో కూడా ఇలానే సుడ గుండం ఏర్పడి పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇలా గొయ్యిలు పంట పొలాలలో పడుతుండడంతో రైతులు యురేనియం తవ్వకాల వల్లనే ఇలా గుంతలు ఏర్పడుతున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇలా గొయ్యిలు ఉన్నట్టుండి పడడానికి గల కారణాలు ఏమిటో తెలియని అయోమయ స్థితిలో గ్రామస్తులు ఉన్నా రు. ఒకవేళ పంట పొలాల్లో కాకుండా ఊరిలో ఇలా సుడిగుండాలు వచ్చి ఇల్లులు గొయ్యిలోకి పోతే పరిస్థితి ఏంటని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట పొలాలలో ఈ గొయ్యి లు ఎందుకు ఏర్పడుతున్నాయో పరిశోధనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఊర్లోని ప్రజలకు ఏమి నష్టం వాటిల్లకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతు న్నారు.

### అధికారులు పరిశోధనలు చేయాలి

పులివెందుల మండల పరిధిలోని మా గ్రామం అయినా నల్లగొండ వారిపల్లె గ్రామంలోనిపంట పొలాలలో అమాంతంగా గొయ్యిలు ఏర్పడుతుం డడంతో పొలాలలోకి ఒంటరిగా వెళ్లాలంటే భయ మేస్తుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు భూమిని పరిశోధనలు రైతులకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

యురేనియం తవ్వకాల వల్లనే ఈ గొయ్యిలు ఏర్పడుతున్నాయి యురేనియం తవ్వకాల వల్లనే భూములు కుంగి పోతున్నాయని మాకు అనుమానంగా ఉందని యువ రైతు నవీన్ అంటున్నారు. మా గ్రామంలో భూములు ఎందుకు కుంగి పోతున్నాయో అర్థం కావడం లేదు అధికారులు ఒకసారి మా గ్రామానికి వచ్చి పరిశోధనలు చేపట్టాలి.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలి

## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. నర్రెడ్డి తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. నర్రెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వేంపల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం తులసిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిందన్నారు. మహిళల ఓట్ల కోసం కూటమి 3 హామీలిచ్చిందన్నారు. 1.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 2.ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ల సరఫరా. 3.మహా లక్ష్మి పథకం క్రింద 19- 59 సంవత్సరాల మధ్య వయసు వున్న ప్రతి మహిళలు నెలకు రూ 1500 ఆర్థిక సాయం. ఈ హామీలను మహిళలు నమ్మి మూకుమ్మడిగా ఓట్లేసారు, కూటమి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చి 4 నెలల అవుతున్న ఇచ్చిన హామీలను మరిచిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తులసి రెడ్డి చెప్పారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని, మిగతా హామీలను వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధృవ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, శ్యామలమ్మ, నాగరత్న, బాలం సుబ్బరాయుడు, వేమా రాజా తదితరులు పాల్గొన్నారు.

# వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

## - వార్డు ప్రజలకు కౌన్సిలర్ ఎవరో తెలియని పరిపాలన మీది
## - వారం రోజుల్లో వీధి దీపాలు వెలగకపోతే ఆందోళన
## - హెచ్చరించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి






ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీలోని కొన్ని వార్డులలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. వీధి దీపాలు వెలగక చీకటిలో కాలం గడుపుతు న్నారు. కొన్ని వార్డుల్లో రోడ్డు లేకపోవడంతో చినుకు రాలితే ఇంటి నుంచి కాలు బయటకు పెట్టాలంటే రోడ్లన్నీ బురదమయం మరికొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ సౌకర్యం లేక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇలాంటి సమస్య లను ఎన్నో మరెన్నో ప్రజలు ప్రజా దర్బార్ లో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డి,బిజెపి నాయకులు వంగల శశి భూషణ్ రెడ్డి,టిడిపి కార్యకర్తలు ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను కమిషనర్ రాముడు దృష్టికి తీసుకెళ్లారు పులివెందుల మున్సిపాలిటీలో ప్రజల ఎదుర్కొం టున్న సమస్యలు అధికారులకు పట్టవా ? అని ఆయన ప్రశ్నించారు వార్డుల్లో తాగునీరు రాకపోవ డంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు వీధిలైట్లు వెలగకున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వారం రోజుల లో పట్టణంలో వీధిలైట్లు వెలగకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని ఎమ్మెల్సీ హెచ్చరించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం చేసిన పాపాలు పులివెందుల ప్రజలకు శాపాలుగా మారాయని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వంద ఇల్లు ఉన్నచోట రోడ్డు వేయకుండా ఒక ఇల్లు ఉన్నచోట రోడ్లు వేశారంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నా రు. పులివెందుల సుందరీకరణ పేరుతో వందల కోట్లు నిధులను దుర్వినియోగం చేశారని, ప్రజలకు వసతులు కల్పించడంలో విఫలమయ్యారన్నారు పట్టణంలోని దాదాపు 150 వీధులలో డ్రైనేజీ, రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని వందల కోట్లు ఏమయ్యాయో అర్థం కావడం లేదన్నారు అలాగే రింగ్ రోడ్డు వీధిదీపాలు వెలగక దిష్టిబొమ్మల దర్శనమిస్తున్నాయని, తప్పులు వైకాపా ప్రభుత్వం లో జరిగితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చాక వెలగడం లేదని వైకాపా నాయకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు ప్రజలను అన్యాయం చేసిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పాడానిధుల పేరుతో పులివెందులలో వందల కోట్లు నియోజకవర్గంలో వేల కోట్లు దుర్వినియోగం చేశారన్నారు అలాగే మెడికల్ కళాశాల భవనాలు పూర్తికాకుండానే ప్రారంభోత్సవం చేసిన ఘనత వైకాపా ప్రభుత్వం దే అన్నారు వారం రోజులలో విద్యుత్ దీపాలు వెళ్లకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మైసూరా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర నాయు డు బిజెపి నాయకులు భాను ప్రకాష్, పగిడాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

మా వార్డ్ కౌన్సిలర్ ఎవరో మాకు తెలియదు.

మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కమిషనర్ రాముడుకు వివరిస్తుం డగా పట్టణంలోని వార్డోని ప్రజలు, మహిళలు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు దీంతో మీ వార్డ్ కౌన్సిలర్ ఎవరమ్మా ? అని ఆయన వారిని ప్రశ్నించారు మా వార్డుకు కౌన్సిలర్ ఎవరో ఇంతవరకు మాకు తెలియదని మా వార్డుకు కౌన్సిలర్ ఎప్పుడూ రాలేదని వారు ఎమ్మెల్సీ కి సమాధానం ఇచ్చారు వైకాపా పాలనలో కౌన్సిలర్ ఎవరో తెలియని దారుణమైన దుస్థితి పులివెందుల ప్రజలకు ఏర్పడిందా అని ఆయన ప్రశ్నించారు.

# విశ్రాంత ఉపాధ్యాయురాలు కర్ణ లక్ష్మీ నారాయణమ్మ నేత్రదానం



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణం లోని విశ్వభారతి వీధి కి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు కర్ణ లక్ష్మీ నారాయణమ్మ (80 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారులు జయవర్ధన్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లీలాధర్ రెడ్డి, కుమార్తె లక్ష్మీదేవి, కోడళ్ళు జ్యోతి, సుదేష్ణ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేత్రదానం చేసేందుకు వయసు పరిమితం కాదు అని,కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే కార్నియా లను సేకరించి అంధత్వం తో బాధపడుతున్న అంధుల కు అమర్చడం ద్వారా ఈ లోకాన్ని చూడలేక పోతున్న అంధుల కు చూపు ఇవ్వడంతో పాటు మరణించిన కూడా ఈ ప్రపంచాన్ని చూస్తూ మళ్ళీ జీవించే నేత్రదాన పుణ్య కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయం గా భావించి అంధ రహిత సమాజం కోసం కృషి చేయవలసిన బాధ్యత మనందరిది అని ఆయన అన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించుట మన బాధ్యత




ప్రజాభూమి, వేంపల్లె

భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ, స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తల్లికి వందనం పేరిట మొక్కలు నాటడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ" ఏక్ పెయిడ్ మాకే నామ్" కార్యక్రమం కింద ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి సంరక్షించుట ఎంతో మంచిదని, తద్వారా పర్యావరణ పరిరక్షణలో పాలి భాగస్తులవుతారని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ వృక్ష సంపద వృద్ధి అవుతుందో, అక్కడ మంచి వాతావరణం, మంచి పంటలు, మంచి ఆరోగ్యం లభిస్తుందని ,ఇది ఒక సామాజిక కార్యక్రమంగా భావించి, ప్రతి గ్రామములో మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతకు మన వంతు కృషి చేయాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ, ఎన్ వై కే సంచాలకులు సుబ్బయ్య, పిఈటి మాస్టర్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతా మందిరంలో ప్రహల్లాద చరిత్ర

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని గీతా మందిరంలో మంగళ వారం ప్రహల్లాద చరిత్రపై ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రహల్లాద ఉపన్యాస కార్యక్రమాలను చదివి భక్తులకు వినిపించారు. ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధిత కాలనీల ప్రజలకు అండగా ఉన్నాం

**-భారీ వర్షాలపై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నాం**
**-ఎలక్ట్రిసిటీ గెస్ట్ హౌస్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశాం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి**
**-వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన**



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

నగరంలో వరద బాధిత కాలనీల ప్రజలకు అండగా ఉన్నామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విస్తృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా పండమేరు వంక గత రాత్రి నుంచి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ ప్రభావంతో అనంతపురం రూరల్ పంచాయతీలోని రామకృష్ణ కాలనీ, నారా లోకేష్ కాలనీ, సుశీల్ రెడ్డి కాలనీ, తిమ్మా నాయుడు కాలనీ, అభ్యుదయ కాలనీల్లోకి వరద నీరు వచ్చింది. దీంతో కాలనీలో వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాత్రి నుంచి అధికారులను అప్రమత్తం చేశారు. అర్ధరాత్రి ఒంటిగంట నుంచి సహాయక చర్యలు చేపట్టారు. వరద బాధితుల కోసం జేఎన్టీయూ వద్దనున్న ఎలక్ట్రిసిటి బోర్డు గెస్ట్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం వరద ప్రభావిత కాలనీలో ఎమ్మెల్యే దగ్గుపాటి పర్యటించారు. బాధితులందరినీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాలను ముందే అప్రమత్తం చేశామని, అందుకే నష్టతీవ్రత తగ్గిందని అన్నారు. మరోవైపు బాధితులకు పునరావస కేంద్రం కూడా ఏర్పాటు చేశామని, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు అలాగే సచివాలయ సిబ్బంది బాధిత కాలనీల్లోనే ఉంటారని.. వారికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తారన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రాంతాల్లో ఎక్కడా నీటి ప్రవాహాలకు అడ్డంకి లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. రాత్రి వేళల్లో హఠాత్తుగా వరద నీరు వచ్చినా, అది కాలనీల్లోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసిల్దార్ శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయరామ్ నాయుడు, సర్పంచ్ ఉదయ్, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి
## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకల కింద ఉన్న లోతట్టు ప్రాంతాలలో నివాసముంటున్న ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మంగళవారం సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా భారీ వర్షం కురుస్తుండడంతో ఆ జిల్లా నుంచి అనంతపురము జిల్లాకు వచ్చే వాగులు, వంకల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే సోమవారం రాత్రి భారీ వర్షం కురిసిందని, జిల్లాలో చెరువులు, వాగులు కింద ఉండే లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**ఆర్డిటి స్టేడియం పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంత వాసులు బయటికి రాకూడదు : కలెక్టర్**

భారీ వర్షాల వల్ల నీరు వస్తున్నాడంతో నగరంలోని ఆర్డిటి పరిసర ప్రాంతాల పరిధిలోని రామకృష్ణ కాలనీ, పరిసర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవరూ బయటికి రాకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సూచించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లో భారీ వర్షాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ఆర్డిటి స్టేడియం పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఎవరు కూడా బయటికి రాకూడదన్నారు. నగరంలోని రామకృష్ణ కాలనీ, పరిసర ప్రాంతాలలోని స్కూల్స్, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు.:

## ఉరుములు మెరుపులకు 35మేకలు మృతి
### బాధితున్ని పరామర్శించిన కూటమి నాయకులు

ప్రజాభూమి, ముదిగుబ్బ



ఉరుములు మెరుపులతో కూడిన భారీవర్షాల దెబ్బకు మేకలమందలో 35 మేకల మృతిచెందిన సంఘటన ముదిగుబ్బ మండలం పోటరాళ్లపల్లిలో జరిగింది. సోమవారం రాత్రి భారీవర్షంతో పాటు పెద్దఎత్తున వచ్చిన ఉరుముల శబ్దాలకి, వెంరంవ్రలదాటికి పెనుగోలురావెన్మాహన్ అను మేకల కాపరికి చెందిన 35మేకలు మృతి చెందడంవల్ల సుమారు రూ.రెండు లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ కూటమి నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాలశ్రీరామ్ సూచన మేరకు మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఎంపీపీ ఆదినారాయణ బాధితున్ని పరామర్శించి ప్రభుత్వ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ధైర్యం చెప్పారు. అదేవిధంగా పశువైద్యాధికారి, తహసిల్దార్, ఎంపీడీవో లతో తుమ్మల మనోహర్ మాట్లాడి రైతుకు పరిహారం అందేలా నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపేలా చూడాలని చెప్పినట్లు విలేకరులకు తెలియజేశారు. పరామర్శించిన వారిలో టిడిపి బిజెపి నాయకులు సోమశేఖర్, వెంకట్, కరుణాకర్, హేమలత, అనిల్, నరేష్, సత్యనారాయణ, సోము, కుళ్లాయప్ప, మునియాదవ్, నాగభూషణ, నాగేంద్ర, రాఘవ, మురళి, రాము తదితరులు ఉన్నారు.

## పండమేరు వంక పరిసర కాలనీల్లో జిల్లా ఎస్పీ పర్యటన

ప్రజాభూమి, అనంతపురము



నగర శివార్ల గుండా ప్రవహించే పండమేరు వంక వరద ప్రభావిత కాలనీలు, ప్రాంతాలలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ మంగళవారం పర్యటించారు. పండమేరు వంకకు ఆనుకుని ఉన్న కళాకారుల కాలనీ, విన్సెంట్ డీ పాల్ స్కూలు ప్రదేశం, గురుదాస్ కాలనీ, టి.వి.టవర్ శివారు కాలనీ, అనంతపురం-కదిరి జాతీయ రహదారిలోని పండ మేరు బ్రిడ్జి, ఆటోనగర్ ప్రాంతాలను ఎస్పీ పర్యటించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఆయా కాలనీల వాసులతో మాట్లాడి వరద నీటి ఉధృతి వల్ల వారు ఎదుర్కొన్న ఇబ్బందులను ... తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ ల ద్వారా ఆయా ప్రాంతాలలో వరద నీటి పరిస్థి తులను పరిశీలించారు. పండమేరు వంక పరిసర కాలనీలు, ప్రాంతాలలో ప్రజలు ఎలాంటి ఇబ్బం దులు పడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత డీఎస్పీ, సి.ఐ లకు సూచించారు. జిల్లా ఎస్పీ తో పాటు రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్ లు వెళ్లారు.

## కాలువపై నిర్లక్ష్యం తగదు
**- మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టండి**
**- నీటిపారుదల శాఖ డి ఈ కి సూచించిన కమిషనర్**



ప్రజాభూమి, హిందూపురంటౌన్

నీటిపారుదల శాఖ ఆధీనంలో ఉన్న కాలువల పైన ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, వెంటనే గండి పడిన కాలువను మరమ్మత్తు చేయించాలని నీటిపారుదల శాఖ డి ఈ యోగానందకు మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సూచించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పెన్నా కుముద్వతి ప్రాజెక్టు నీళ్లు చేరాయి. ఆ నీటిని నీటి పారుదల శాఖ కాలువ ద్వారా కొట్నూరు చెరువుకు మళ్ళించారు. అయితే ఈ కాలువకు అహ్మద్ నగర్ వద్ద గండి పడి నీళ్ల లీకేజీ అయ్యి అహ్మద్ నగర్ ప్రాంతంలోకి నీళ్లు చేరాయి. ఈ విషయాన్ని స్థానికులు మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలన చేశారు. కాలువ గండి పడిన విషయం గమనించి, నీటిపారుదల శాఖ అధికారులు అక్కడికి పిలిపించుకుని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనంలో ఆ ప్రాంతంలో పర్యటించి, మురుగు కాలువలోకి మళ్ళించి, పారిశుద్ధ్య కార్మికులచే ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. అదే విధంగా పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు అన్నింటిని అధికారులతో కలిసి ద్విచక్ర వాహనంలోనే పరిశీలన చేసి అధికారులకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ డి ఈ రమేష్ కుమార్, మున్సిపల్ అధికారులు రాము, రామాంజనేయులు, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, నిజాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద పరిస్థితిపై అనునిత్యం మానిటరింగ్
**- వరద పరిస్థితులు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ చర్యలకు ఆదేశాలు**

ప్రజాభూమి, అనంతపురము



జిల్లాలో వరద పరిస్థితి, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.అనునిత్యం మానిటరింగ్ చేస్తున్నారు.మంగళవారం ఉదయం నుంచి అనంతపురం కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కి చేరుకుని ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పైనుంచి పెద్దఎత్తున వరద రావడంతో అనంతపురం అర్బన్, రూరల్, రాప్తాడు, ఆత్మకూరు, ఉప్పరపల్లి, జగనన్న కాలనీ, ఆటోనగర్, విన్సెంట్ డీ పాల్ స్కూల్, పండమేరు పరిధిలోని ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయికి జాయింట్ కలెక్టర్, డీఎంహెచ్ఓ, ఆర్డీఓ, ఉద్యాన, ఇతర శాఖల అధికారులను పంపి వరద పరిస్థితులు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పనపై చర్యలుకు ఆదేశాలిచ్చారు. ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**కర్నూలు నుంచి రెండు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు**

వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ రిక్వెస్ట్ చేయడంతో కర్నూలు నుంచి రెండు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అనంతపురానికి మంగళవారం మధ్యాహ్నానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా వరదనీరు అనంతపురం జిల్లాలో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతం వరకు వెళ్తుందనే అంశంపై మ్యాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ వివరాలను మైనర్ ఇరిగేషన్ అధికారుల నుంచి తెలుసుకుని పలు సూచనలను జారీ చేశారు. ఉద్యాన పంటల నష్టాల వివరాల నివేదికను తెప్పించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, డిటిసి వీర్రాజు, సిపిఓ అశోక్ కుమార్, డిపిఎం ఆనంద్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డా. టి. పార్థసారథికి "సాహితీరత్న" ప్రదానం
**- ప్రత్యేకంగా అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి**



ప్రజాభూమి కల్చరల్, అనంతపురము

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా, కళారంగ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షులు, విశ్రాంత గిరిజన సంక్షేమ విద్యాశాఖాధికారి డాక్టర్ తేలి పార్థసారథి సేవలకు అరుదైన గౌరవం దక్కింది. మంగళవారం గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ సంయుక్తంగా "సాహితీరత్న" బిరుదు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. బుద్దాల రామారావు అసోసియేషన్ వారు పార్థసారథి చేస్తున్న సాహితీ, కళారంగ సేవలను గుర్తించి "కళాసేవ" పురస్కారం అందించారు. సాహితీ రంగంలో యువతను ప్రోత్సహిస్తూ అనేక సాహితీ సదస్సులు, సమావేశాలు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిర్వహించారు. పార్థసారథి సేవలను గుర్తించి తాడేపల్లిగూడెంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో జరిగిన జాతీయ తెలుగు సాహితీ కళాజాతర 24 గంటలు ప్రపంచ రికార్డు నిరవధిక కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, బి.వి.ఆర్. కళా పరిషత్ చైర్మన్ బుద్దాల రామారావు చేతులమీదుగా ఈ పురస్కారాలను ఇటీవల అందుకున్నారు. డా. పార్థసారథికి "సాహితీ రత్న "బిరుదు", కళాసేవ" పురస్కారం రావడం వల్ల సాహితీ మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభిమానులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. పార్థసారథి పురస్కారం అందించిన ఎమ్మెల్యే, చైర్మన్, బుద్దాల రామారావు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని విషయాల్లోనూ ప్రోత్సహిస్తున్న శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, శ్రీశ్రీ కళావేదిక సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయనకు పలు అవార్డులు రావడం పట్ల ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు హర్షం వ్యక్తంచేశారు.

## సమయపాలన పాటించాలి

ప్రజాభూమి,హిందూపురం టౌన్



సచివాలయ కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించి ప్రభుత్వ నిర్దేశాలను అమలు చేయాలని ఎంపీడీవో సరస్వతి సూచించారు. మంగళవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని కగ్గల్లు సచివాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ప్రతి కార్యదర్శి నిర్దేశిత సమయంలోపు హాజరు వేయాలన్నారు. అదే విధంగా సచివాలయ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
**- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



ప్రజాభూమి, అనంతపురము

భారీ వర్షం కురిసిన దృష్ట్యా నగరం శివారు ప్రాంతంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మంగళవారం పర్యటించారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరదనీరు రావడంతో మంగళవారం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, జగనన్న కాలనీ, ఆటోనగర్, విన్సెంట్ డీ పాల్ స్కూల్ తదితర ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వారికి అవసరమైన ఆహార పొట్లాలను, నిత్యావసర వస్తువులు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్వరితగతిన అక్రమ లే ఔట్లను గుర్తించాలి
**-నవంబర్ 15 లోపు షార్ట్ ఫాల్ వసూలు చేయాలి**
**- మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు**



ప్రజాభూమి,హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న లేఔట్లను త్వరితగతిన గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ అనుమతి పొందిన సాంకేతిక వ్యక్తులకు సూచించారు. మంగళవారం కమిషనర్ తన ఛాంబర్ లో లైసెన్సుడ్ సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అనుమతి పొందిన సాంకేతిక వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో చాలామంది మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా లేఔట్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. వాటిని అనుమతి పొందిన సాంకేతిక వ్యక్తులు పరిశీలించి గుర్తించాలన్నారు. అందుకు అనుగుణంగా అక్రమ లేఔట్లు అనుమతి పొందాలంటే ఎలాంటి నిబంధన పాటించాలి అన్న విధివిధానాలను రూపొందించాలని తెలిపారు. అందుకు అనుగుణంగా నివేదికలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న షార్ట్ ఫాల్ మొత్తాలను భవన యజమానుల నుండి నవంబర్ 15వ తేదీ లోపు వసూలు చేయాలని చెప్పారు. కాగా అనుమతి పొందిన సాంకేతిక వ్యక్తులు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు తన వంతు చర్యలు తీసుకుంటారని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో అనుమతి పొందిన సాంకేతిక వ్యక్తులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677